Registered No. 1118

విడివర్తకపు అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 12-3-42 గురువారము MADRAS, THURSDAY MARCH 12, 1942 ★ No. 336

315287



Stanes

టేన్స్
శ్రేష్ఠమైన ప్రత్యేక ముడి నీలగిరి
కాఫీ

మా సీలుచేసిన బట్టసంచి ప్యాకింగువలన, శుభ్రమైన కాఫీ విత్తులను సప్లయి చేయుటకలదు. మన్నాము మంచివి, పాలిపోవు. మొత్తము మీద కాఫీలో పరిశ్రమంచును మీరు స్టేన్సుకు ఆర్డరుయిచ్చినచో, మోసపోరు. మీరు మంచి కాఫీని పుచ్చుకొనవలెనని, దాపునున్న స్టాకిస్టులవద్ద 3 లేక 7 పౌండుల సంచిని కొనుడు 10 పౌండ్లు, 30 పౌండ్లు గోనె సంచులను మద్రాసు రాజధానిలోను, బొంబాయికి దక్షిణపు వైపునను గల రైల్వే స్టేషనుల వద్ద వైనను ప్రత్యేకముగా ఉచితముగా డెలివరీచేయబడును

10 పౌండుల బస్తా
నీలగిరి కాఫీ సంచి
పిక్కలు కాఫీ సంచి రూ. 8 3 0
"ఎ" సైజు రాయల్ ఎక్స్ట్రా బోల్డు రూ. 6 13 0
"ఎ" సైజు ఎక్స్ట్రా బోల్డు రూ. 6 7 0
30 పౌండుల బస్తా
నీలగిరి కాఫీ సంచి క్రియుగుండ్సగా
పిక్కలు కాఫీ రూ: 21 12 0
"ఎ" సైజు రాయల్ ఎక్స్ట్రా బోల్డు రూ: 17 12 0
"ఎ" సైజు ఎక్స్ట్రా బోల్డు రూ: 16 10 0
వివరములకు

టి. స్టేన్సు అండ్ కో. లిమిటెడ్.,
మానేజింగు ఏజెంట్లు
ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ,
లిమిటెడ్, కోయంబత్తూరు.

అన్నిపట్టణములలో ఏజెంట్లు గలరు.
మద్రాసు వివాసులు యీ విలాసములకు వ్రాసుకొనుడు:
విశ్వం బ్రదర్సు.
12 అండ్ 13 వైనాబజారు, మద్రాసు.

బహిష్టు, గర్భము ఏ కారణమువలనైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గవర్నమెంటు రిజిస్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "సర్వతి" గవర్నమెంటు రిజిస్టర్డు సర్వదా సుఖమును, ఆరోగ్యమును, దౌరకగ స్త్రీకు సౌఖ్యమును కలిగించును. శాశ్వతముగా నుండునట్లు రు. 3/- తాత్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta
Phone South 308.

ఇండియన్ బ్యాంకు,
లిమిటెడ్.
(స్థాపితము - 1907)

హెడ్ ఆఫీసు: నార్తుబీచిరోడ్, మద్రాసు.

అనుమతిపొందిన మూలధనము	రు. 60,00,000
జారీచేసి, చందాయివ్వబడిన మూలధనము ...	రు. 48,00,000
చెల్లింపబడిన మూలధనము ...	రు. 12,80,000
రిజర్వు, చెల్లింపబడని లాభములు, యితర నిధులు	రు. 21,28,200

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
13 3-42 శుక్రవారం
మొదలు

సుప్రీం పిక్చర్సువారి
గొప్ప ఊరుదుటాకీ
గాజీ సాలా ఉద్దీన్
GHAZI SALA HUDDIN
రత్నాబాయి, లలితాదేవి, గులాం మహమద్, యాకూబ్ వగైరా.

ఇంగుతో ప్రదర్శనము జరుగు యుద్దరీలుకూడా తెలుగులో ప్రదర్శించబడును.

సారథివారి తెలుగు టాకీ
పత్ని
17—3—42 మొదలు

వధువు కావలెను

కుమ్మరకులమునకు చెందిన విద్యావంతుడగు ఒక ఆంధ్ర యువకుని వివాహమాడుటకు అదే కులములో విద్యావతియగు నొక బాలిక కావలెను. వివరములకు బాక్సు నెం. 814 రు C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

దంపుడుబియ్యము

పట్టణాలవారికు ఆరోగ్యమిచ్చును. పల్లెల బీదజనులకు వృత్తికల్పించి తిండిని కలుగచేయును. ఆడ్వాన్సు పంపిన తెనాలిస్టేషన్ నుంచి రవాణా చేయబడును. మద్ది వెంకటరంగయ్య, నిలుమిల్ రైస్ అసోసియేషన్, గుంటూరు.

రాయల్ ఇండియన్ నేవీ

రాయల్ ఇండియన్ నేవీకి
పురుషులు కావలెను

దరఖాస్తుదారులు 2-వ ఫారము ప్యాసై ఇంగ్లీషు మాట్లాడ, వ్రాయ గలిగియుండవలెను.

ఆరంభ జీతము రు 30 లు. ఆహారము, దుస్తులు ఉచితము. పురోభివృద్ధికి మంచి అవకాశములు.

పూర్తి వివరములకు వెంటనే ఈ క్రింది వారికి వ్రాయుడు:—

అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరు, విశాఖపట్నము.
ఎక్స్ట్రా అసిస్టెంట్ రిక్రూటింగ్ ఆఫీసరు, విశాఖపట్నము.
ఎక్స్ట్రా అసిస్టెంట్ రిక్రూటింగ్ ఆఫీసరు, చికాకోల్.

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

వంటచెరకుకుగాను యెండిన సరుగుడు కర్రెలు 1942 ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఒక సంవత్సరమునకు సరఫరాచేయుటకు టెండర్లు మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారిచే 1942 మార్చి 18 వ తేదీ బుధవారము మధ్యాహ్నము 3 గంటల వరకు తీసికొనబడును.

2 టెండరు డిపాజిట్టుక్రింద రు 200/ లు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి సదరు రశీదును టెండరుతో జతపరిచి పంపవలెను. టెండరు తెరచుకాలమున నగదుగాని చెక్కుగాని అంగీకరింపబడదు.

అచ్చుటెండరు, కంట్రాక్టు ఫారములు సెట్టు 1-కి రు 2/-లు వంతున చెల్లించి మద్రాసు కార్పొరేషన్ యింజనీర్ గారివద్ద తీసికొనవచ్చును.

కావలసినవాటికి ప్రత్యేకముగా రేట్లను తెలుపవలసినదిగా టెండరుదారులు కోరబడుచున్నారు.

(1) చింతాద్రిపేట, నెం. 4 రు అయ్యా మొదలిస్ట్రీట్, మధ్యాహ్న భోజన కేంద్రము.
(2) టి. టి. అన్నపిళ్లవీధి యండలి లారీ స్టేషన్, వర్కుషాపు, స్టోర్సు.
(3) సిటీ పరిహద్దులలో మరి యే యితర స్థలమునకు గాని

కారణములను నిరూపింపకయే ఒకటిగాని లేక ఒకటికంటె తొక్కువ అయిటములకు గాని టెండరు అంగీకరించుటకును, ఏ టెండరును గాని లేక అన్ని టెండర్లు గాని నిరాకరించుటకును కమీషనరుగారికి అధికారము కలదు.

తెలుపొందిన టెండరుదారు నిర్ణీతమగు వర్కుకిరీ మొత్తమును డిపాజిటు చేసి కంట్రాక్టును సక్రమముగా నిర్వహించుటకు తన స్వంత ఖర్చులతో ఒక అగ్రిమెంటును వ్రాసి యివ్వవలెను.

ఏ టెండరుదారునైనను తన టెండరును ఉపసంహరించుకొన్నయెడల చెల్లించిన టెండరు డిపాజిటును కోల్పోవలసివచ్చును.

రిపన్ బిల్డింగ్సు
9-3-1942
ఓ. పుల్లారెడ్డి,
కమీషనరు.

కోడక్ ఫిల్మ్ మీద ప్రపంచ ప్రఖ్యాతి వడసిన చిత్రములన్నియు తీయబడినవి



కోడక్ లిమిటెడ్. (ఇంగ్లండులో స్థాపితము)
బొంబాయి - కలకత్తా - లాహోరు - మద్రాసు

కోడక్ రెగులర్ · వెరిక్రోమ్
పానటామిక్-X · సుపర్-XX

ప్రఖ్యాతి చెందిన సినిమా తార
ఎమ్. వి. రాజమ్మ
ఇట్లు చెప్పుచున్నది:—
"నా దివ్య సౌందర్య రహస్యమునూ శ్రీ సబ్బుల మాహాత్మ్యమే. అది దేహమును రక్షించి పుష్టపరచి దర్శనము నూరుస్త్రీలేని తళతళమని మెరిసేటంతం చేయును. శ్రీ సబ్బుల మృదుసుఘన సౌరభం అందరిని ముగ్ధులను చేయును".
(సం) ఎమ్. వి. రాజమ్మ.
వివరములకు:—
సౌత్ యిండియా సోపువర్క్సు,
జి. టి. మద్రాసు.

రుబిడ్డ ఆరోగ్యమునకు
తల్లిపాలే అవసరము
పండిత నోరి రామశాస్త్రులవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.



ఉక్కు
వార్తలను తెచ్చుచున్నది

చాలదూరమున నున్న దేశములలో జరుగు సంగతులు జరిగినట్లు ప్రకటించుచున్న వార్తా పత్రికలు యీనవీన ప్రపంచములో ఒకగొప్ప ఆశ్చర్యమైన విషయము. వార్తలు తెచ్చుటకు, మెతని పదార్థములనుండి కాగితము తయారుచేయుటకు, ఉక్కు తోడ్పడి నేడు వార్తాపత్రికలు అచ్చుచేయబడుచున్న గొప్ప రోటరీ యంత్రములు నిర్మింపబడుటకు వీలు కలుగజేసినది.

Buy DEFENCE SAVINGS CERTIFICATES MAKE INDIA STRONG

TATA-SCOB
టాటా అండ్ స్కోబ్
తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

ప్రకటన

నా కుమార్తె మద్దెల వెంకట సుబ్బమ్మ మన స్వేచ్ఛమితము లేనందున పిత్రార్జితపు స్త్రీధనమునిన్ని తనకు రావలసిన బాకీలన్నీ యితరుల దుష్ప్రలోభాలకు లోనై పరాధీనములు చేయు యత్నంలో యున్నది యేవైనా అట్టి పరాధీనములు జరిగే యెడల అవి మన స్వేచ్ఛమితము లేని నా కుమార్తె మోసగించి వ్రాయించుకోబడినవనిన్ని ఆమె మైనరు కుమారుడు వెంకటేశ్వర్లును బద్ధపరచవనిన్ని అందుల గురించి నేను జరుపబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బద్ధులగుదురనిన్ని యిందువల్ల తెల్పడమయినది.

పొందూరు, ఒంగోలు తాలూకా
10—3—42
మద్దెల కోటయ్య

పిల్లల అన్ని జబ్బులకు రామబాణము
అని సుప్రసిద్ధమయిన

జోసో-బేబీజీవన్

ఇదివరలో మీరు వాడినారా? లేకపోతే వెంటనే ఒక సీసా మీ కమిష్టువద్ద కొనివాడుడు! అది మీకు తృప్తిని గల్గించును. ప్రతిజోడు దొరుకును.

జోసో-కెమికల్ ఇండస్ట్రీస్ వారి తయారు.

పాలిసీలు

ఇండియాలో విమానదాడులనుండి గాని లేక యే యితర శత్రు చర్యలనుండి గాని (ఏ. ఆర్. పి. వర్కరులకు సహా) సివిలియనుల ప్రాణములకు పూర్తి రక్షణ యొసగును.

మీరాదివరకే చేరకున్నచో మా సంరక్షణలో వెంటనే చేరుడు.

జనరల్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
హెడ్ ఆఫీసు: కలకత్తా.
మద్రాసు బ్రాంచి: "యోగ విలాస్"
18, గోపాలకృష్ణరోడ్డు, త్యాగరాయనగర్.
టెలిఫోన్: 88881. పోస్టుబాక్సు 195
జీవితము, అగ్ని, మోటారు, పనివారల నష్టపరిహారము మొదలగు వాటికి భీమాచేయబడును.



డిఫెన్సు బాండ్లు, సేవింగ్సు సర్టిఫికెట్లను యింకను విశేషముగా కొనుడు.

విజయమునకు
ధర్మముగాను, అప్పుగాను
ధన మొసంగుడు.

కామాగ్నిరసాయనం

మాత్రమునతో పోరాడి శుక్లమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తవృద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములచిగి, రతి దారుఢ్యమును గలిగించును. సీసా 1-కి రు. 2-8-0 పోస్టేజితో. కేటలాగు ఉచితము. పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం, తూ॥గో॥

ఉచితము

కళా, కాంతి పోవటువంటి మా స్టెర్లింగ్ న్యూగోల్డు లేజన్సీకై నేడే వ్రాసుకొని వెలసు రు 725 లు సంపాదించుకొనుడు. అది నీటిలోపల ఎక్కడ బంగారమంతా కలిగియుండవలె నీటి పడును, మంచి బంగారమంతా కలియును. ఇది 20 వ శతాబ్దపుపరిశోధన. రు 80 ల విలువగల 2 జతల చెవిపోగులు, 2 జతల ఫ్యాన్సీగాజులు, 2 కొత్తరకపు ఉంగరములు, ఒక అందమైనపిన్నీసు, 6 తులములు స్టెర్లింగ్ న్యూగోల్డు రు 5-8-0 శాంపిల్ వెలకు యివ్వబడును. నేడే వ్రాసుకొనుడు. తపు ఆలస్యము కావచ్చును. శాంపిల్ సెట్టు వకు నేడే వ్రాసుకొనుడు. ఏజన్సీమరతులు, క్యాటలాగ్ ఉచితము. (2-65)

STERLING NEW GOLD COMPANY.
(A. P.) Gold P. B. 262 LAHORE.

MATRIMONIAL

WANTED A YOUTH, DAVANG or any other Naidu caste to marry a young fair virgin 15½ Yrs. old. Apply Box No. 319 c/o Andhra Patrika, Madras.

టెండరు నోటీసులు

అనంతపురం జిల్లాబోర్డుకు 1942-43 సంవత్సరానకు స్టేషనరీ సామానులను సప్లయి చేయుటకు అనంతపురం జిలాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారి పర్సనల్ అసిస్టెంట్ గారిచే 23-3-42 మధ్యాహ్నము 3 గంటలవరకు టెండర్లు తీసికొనబడును. వివరములకు రు 5/-లు చెల్లించి వ్రాసికొనుడు.

స్పెషల్ ఆఫీసరు,
డిస్ట్రిక్టుబోర్డు, అనంతపురము.

మద్రాసు కార్పొరేషన్

స్పెషల్ వర్క్సు డిపార్టుమెంటు

కాంట్రాక్టు డి. యం. నెం. 126 రు 3" టేబుల్ మాడ్డెడ్ స్టాన్ బ్రిక్సు సరఫరా చేయుట.

ఇందుమూలమున తెలియచరచునదేమనగా 3" టేబిల్ మాడ్డెడ్ స్టాన్ బ్రిక్సు నాణములకు సరఫరా చేయుటకు 1942 మార్చి 20-వ తేదీ శుక్రవారము మధ్యాహ్నము 3 గంటల వరకు కమీషనరుగారి దెబెండర్లు తీసికొనబడును.

2. టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. సదరు ఫారములు 1-కి రు. 1/- వంతున స్పెషల్ యింజనీర్ గారి వద్ద దొరకును.

3. టెండరు డిపాజిట్టు క్రింద రు. 50/- లు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి సదరు రశీదును టెండరుతో జతపరిచి పంపవలెను.

4. మిగతా వివరములు స్పెషల్ యింజనీరుగారి నుండి తెలిసికొనవచ్చును.

రిపన్ బిల్డింగ్సు
11-3-1942
ఓ. పుల్లారెడ్డి,
కమీషనరు.

నోటీసు

ది జెనరల్ అండ్ కమర్షియల్ సర్వీసస్ లిమిటెడ్.
222, గోవిందప్పనాయుని వీధి, మద్రాసు.

త్రాడిపత్రి గ్రామము మైలాపూరు కాంగ్రెసు హౌబు వారు లండనకి తెలియజేయుచు మేమనగా:—కాంగ్రెసు హౌబు వైకంపెనివారికి యిచ్చిన ఆర్డరు మేరకు పంపిన చరకు బాబకు రైల్వేసామాను తాడిపత్రి కనరా యింపర్టియల్ బ్యాంకింగు సిండికేటువారి వద్దనుండి యథేచ్ఛగా కాంగ్రెసు హౌబు సరకును దెలికరి తీసుకొనకనే చనిపోగా, దెలికరితీసుకొనందున, పరలు తగ్గుముఖముగా యున్నందున, సరకును వైకంపెనీవారు 18-3-1942 వ తేదిన తాడిపత్రిలో బహిరంగముగా లేలం చేయించి, కంపెనీవారి మొత్తము, వడ్డీఖర్చులు వగైరాలు పోను మిగిలిన మొత్తము అతిని వార్సులు పేర జమ కట్టబడును. యింగులో వచ్చే నష్టములకు అతిని వార్సులు జవాబుదార్లుగా యుందురు.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
రు 1 కి రూ 30.
ఆర్యరసాయనశాల, ముక్త్యాల

జీవనవ్రణతైలం 4.
కుయ, నుర్బలత్వము, ఎస్లు, కళ్ళు ముఖవాటిని ఖండించి రక్తవృద్ధిని చ్చును. సం॥ 20 సీసాలకు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శ. ఏ. అందు కో, ఆయుర్వేదసమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

గంటల పంచాంగం

శ్రీ వృష సం ఫాల్గున బ॥ ఏకాదశి 1942 సం॥ మార్చి 13 శుక్రవారం
శు॥ ఏ ప 9 6 ఉ సా ఉ 7-26 సర్యం ప 11-16 మొ 12-49 కు.

బ॥ ద్వాదశి మార్చి 14 శనివారం
శ॥ ద్వా ఉ 7 26 త్రయోదశి కె 6-0 ఉ 6-22 ధని తె 5-26 సర్యం ప 10-17 మొ 11-50 కు.

ఆంధ్రపత్రిక
1942 సం॥ మార్చి 12-వ తేది
గురువారము

క్రిప్సు రాయబారము

ఎట్టకేలకు బ్రిటిషు ప్రభుత్వము నందు గూడ కొంతచలనము గలిగినది. భారత రాజ్యాంగసమస్యను పరిష్కరించి, భారతీయుల సహకారము బడసిననే గాని, విజయము సాధించుట సుసాధ్యము గాదని చర్చిలు ప్రధాని గూడ ఇప్పటికి తెలిసికొనెను. లేనిచో, ఇన్నివత్సరములుగ, భారతీయులు గగ్గోలు పెట్టుచున్నను నిర్లక్ష్యభావముతో త్రోసివేయుచున్న బ్రిటిషు మంత్రి వర్గము నే డీపరిష్కారమును దలపెట్టియుండరు. అసలు లేనిదానికంటె ఇంత ఆలస్యముగనైనను ఆంగ్లరాజకీయ నాయకులకు వివేకోదయమైనందుల కభినందింపవలసి యున్నది.

కాని యింతమాత్రమున భారతీయులపుడే సంతసింపవలసిన దెద్దియు గనుపింపదు. భారతసమస్యాపరిష్కారమునకు బ్రిటిషు ప్రభుత్వమువారు నిర్ణయించుకొనిన సూచనలు ఇంకను రహస్యముగ నుంచబడెను. చర్చిలు ప్రధాని నిన్న కామన్సుసభ యందు గావించిన ప్రకటనయందు, "మేము గావించు సూచనల భారతసమస్యను న్యాయమగు తుది పరిష్కారముగ నుండు" నని మాత్రమే వెల్లడించెను గాని, ఆ యే స్థానములగురించి యెట్టి వివరములను దెలిపియుండ లేదు. చర్చిలుగారి ప్రకటనయందు గూడ ఇంకను 1940 సంవత్సరపు ఆగస్టు ప్రకటనను పునశ్చరణ చేయకుండ సడలిపెట్టలేదు. అందుచే, ప్రస్తుత బ్రిటిషుప్రభుత్వ నిర్ణయ ఫలితముగ భారతదేశమున కొక్కసారిగ సంపూర్ణ స్వాతంత్ర్యము లభించునని భారతీయులు యెట్టి ఆశలను పెట్టుకొనుటుచితముగాదు.

బ్రిటిషు ప్రభుత్వమువారి నిర్ణయమున, మంచి లక్షణ మొక్కటి మాత్రమే గనుపించుచున్నది అది, తాము గావింపబోవు మార్పులకు భారత ప్రజా నాయకుల ఆమోదమును సంపాదించుటకు సర్ స్టాఫర్డుక్రిప్సుగారి నీ దేశమునకు రాయబారిగ నంపుట. క్రిప్సుగారు విశాలభావోపేతులు, భారతజాతీయ నాయకులలో చాల మందితో వీరికి పరిచయము గలదు. కాని వారి రాయబార మెంతవరకు సఫల మగునదియు చెప్పుటకు వీలు లేదు. అది భారతీయులకు వెంటనే సంపూర్ణ స్వపరిపాలనాధికార మొసగుటకు బ్రిటిషు ప్రభుత్వము గన్పరచు సంసిద్ధతపై నాధారపడి యుండును. దానికిదోడు, ఈ దేశము నందలి, మతసాంఘికనాయకుల సమాధానపరచు సమయమున గూడ, సర్ స్ట్రాఫర్డుగారిపై చాల కార్యభారము గలదు. బ్రిటిషు రాజకీయ నాయకులింతవరకును, భారతదేశమున జాతీయోద్యమమును దుర్బలపరచుటకుగాను, తమ చర్యలచే మతతత్వములను, కులతత్వములను, ప్రోత్సహించుచుండిరి బ్రిటిషు ప్రభుత్వమువారీ దేశమున ప్రవేశపెట్టిన ప్రత్యేక సాంఘిక నియోజకవర్గములవలన నీ సాంఘిక వివాదములు పెచ్చుపెరిగి భారత జాతీయైక్యతనే నిర్మూలింప సిద్ధముగ నున్నవి. ఈ విషబీజముల ఫలితమెట్టిదో, సర్ స్ట్రాఫర్డుగారి రిపుడు అనుభవ పూర్వకముగ దెలిసికొనగల్గుదురు.

బ్రిటిషుప్రభుత్వమువారీ విషయమున నేమి చేసినను, నిరాలస్యముగ మాత్రము వ్యవహరింపవలసి యుండురు. శత్రువులపుడే సరిహద్దు లసమీపించుచున్నారు. భారతీయులకు గల వ్యవధి ఇప్పటికే చాల తక్కువ. ఈ సమయమున బ్రిటిషు ప్రభుత్వము దీర్ఘమగు విచారణల బెట్టుకొని కాలహరణ మొనర్చినయెడల, ఈ వ్యవధి కూడ అయిపోయి, పిమ్మట విచారింపవలసి వచ్చును. కనుక, సర్ స్ట్రాఫర్డు క్రిప్సుగారి నీ దేశమునకు పంపునపుడు, ఇచటి పరిస్థితుల ననుసరించి భారతీయ నాయకులతో తన కుచితమని తోచిన యొడంబడికను గుదుర్చుకొనుటకు గూడ బ్రిటిషు ప్రభుత్వమువారాతనికి సంపూర్ణమగు అధికారముల నొసగుట అవసరము.

ఆంధ్రాభ్యుదయోత్సవము

రానున్న సంవత్సరాదినాడు ఆంధ్రు లెల్లరు, ఆంధ్రాభ్యుదయోత్సవముల జరుపవలెనని, ఆంధ్ర మహానభాధ్యక్షులగు సర్ విజయాగారు గావించిన విజ్ఞప్తి వేరొకచో ప్రకటింపబడెను. ఆంధ్ర దేశమునందే గాక, ఇతరప్రాంతములయందు గల ఆంధ్రు లెల్లరును గూడ, ఉగాది నాడీయుత్సవముల జరిపి సత్వరాంధ్రరాష్ట్రసిద్ధికి కృషిసల్పెదరని నమ్మెదము. ప్రళయ తాండవముగ నున్న ప్రస్తుత మహాసంగ్రామమున నిమగ్నులై యున్న బ్రిటిషు ప్రభుత్వమువారు ఆంధ్రరాష్ట్రము విషయము నిపుడు దలపెట్టక పోవచ్చును. కాని తరువాతనైనను, ఆంధ్రాశయముల సంగీకరించి సఫలపరుపక తప్పదు.

ఈ సందర్భమున, సర్ విజయాగారు జరిపిన రాయబారమును మదరాసు గవర్నరుగారు సానుభూతితో నాలకించి, ఆంధ్రమహాసభవారి కోర్కెల సావధానముగ నాలోచించుటకు వాగ్దానమొనర్చుట సంతోషదాయకము. ప్రత్యేకరాష్ట్ర నిర్మాణము మాట యెటు లున్నను, సర్ విజయాగారు సూచించినటుల, ఆంధ్ర జిల్లాల ఆదాయవ్యయములు వెంటనే వేరుచేయవలెనని మహాసభవారు దెలిపిన కోర్కెను అమలు జరుపుటకు మదరాసు ప్రభుత్వమువారి కాక్షేపణ యుండరాదు. ఈ సందర్భమున గవర్నరుగారు మచిలీపట్నమును నైజాం సంస్థానమున కొసగువార్త కేవల నిరాధారమగు గాలికబురని తెలుపుటవలన ఆంధ్రులలో వ్యాపించియున్న అలజడిని కొంతవరకు తొలగించిరి. భారతప్రభుత్వమువారుగూడ, ఇంతకంటె స్పష్టముగ నీ వదంతిని ఖండించి ప్రజల అనుమానములు పూర్తిగ తొలగించుటవసరము. కేంద్రదిఫెన్సుకౌన్సిలునందు, ప్రాతినిధ్య విషయమున ఆంధ్రులకు జరిగిన అన్యాయమును భారత ప్రభుత్వపుదృష్టికి దెచ్చుటకు గవర్నరుగారు గావించినవాగ్దానము త్వరలో ఫలవంతమగునని ఆశించెదము.

వ్యాఖ్యలు-విమర్శలు

సోల్జరులు చేసే దౌర్జన్యాలను గురించి దేశం నాలుగుమూలలనుంచీ రకరకాల వార్తలు వెలువడుతూనైన్నై. నిరాయుధులూ, నిరపరాధులైన ప్రజలమీద చెయిజేసుకోడమూ, దుకాణాలమీద బడి దుకాణదారులకు నష్టం కలిగించడమూ, అరక్షితలను ఆడవాళ్లను మానభంగం చెయ్యడమూ ఇలాంటి దౌష్ట్యాలు జరుగుతున్నట్టు వింటున్నాం. ఈ వార్తల్లో కొంతవరకు అతిశయోక్తులు వుండటం సహజమే. ఐనప్పటికీ నిప్పులేందే పొగరాదు. అందు చేత అన్నిటినీ నిరాధారమనటానికి వీలులేదు.

* * *

ఇలాటి వార్తలేవైనా పొక్కిన వెంటనే అధికారులు విచారణజరిపి నేరస్థులకు కఠినమైన శిక్షలు విధించడం అవసరం. గత ఫిబ్రవరి 28 తేదీన పూనాలో సోల్జరులు కొందరు పైన జెప్పినవిధంగా దుర్మార్గంగా ప్రవర్తించారనీ, బొంబయి కార్పొరేషనువారు కూడా వాళ్ల ప్రవర్తనను ఖండిస్తూ తీర్మానించారనీ ఇలాంటిపనులింకజరగకుండా చర్యలు చేయుచున్నారనీ పూనాలో సర్ శ్రీ గోవిందదేశముఖుగారు నిన్న అడ్జరన్‌మెంటు తీర్మానం ప్రవేశపెట్ట బోయారు.

* * *

ఇలాంటి తీర్మానం సభలో వచ్చినప్పుడు అధికారుల తరపున సంజాయిషీ యివ్వటానికి చక్కని అవకాశం దొరికిందిగదా అని ప్రభుత్వంవారు సంతోషించివుండవలసింది. దానికి బదులు రక్షణశాఖా కార్యదర్శి సర్ రుసాంగ్ బెవూరుగారు తీర్మానంలో పూర్తి వివరాలు యివ్వబడలేదనే నెపంమీద తీర్మానం చర్చించబడటానికే ఆక్షేపించడం చాలా ఆశ్చర్యంగా వుంది. అధ్యక్షుడీ ఆక్షేపణను త్రోసిపేసి తీర్మానం సక్రమమే అని నిర్ణయించినప్పటికీ తీర్మానోపపాదకు కావలసినంతమంది సభ్యులు అనుకూలంగా లేకపోవటంచేత తీర్మానం చర్చకు రాలేదు. ఈ విషయంలో ప్రభుత్వంవారి వైఖరి ఎంతమాత్రం తృప్తికరంకాదు. ప్రస్తుతమున్న విధంగా భారతశాసనసభ ఎంత నిరుపయోగమో ఆవిషయం కూడా ఇందువల్ల రుజువౌతున్నది.

* * *

భారతీయులు అన్నిపక్షాలవారూ ఏకీభవించి, శత్రువును ఎదిరించవలసిందనీ, ప్రతివొక్కరూ సైనికులుగా తయారు కావలసిందనీ రాజప్రతినిధిగారు చేసిన విజ్ఞప్తి సముచితంగానేవుంది. ఐతే, ఈ విజ్ఞప్తి భారతీయుల హృదయసీమల్లో స్థిరంగా పాదుకొనాలంటే భారతప్రజలు తమ దేశంకోసం, తమ దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్నామని భావించేట్లు బ్రిటిషుప్రభుత్వం చెయ్యాలి. 'కొద్దివారాల్లో మీరందరూ జాతీయ సమరాంగణంలో సైనికులుగాచేరి పోరాలి' అని రాజప్రతినిధి 40 కోట్ల భారతప్రజలను హెచ్చరిస్తున్నాడు.

* * *

ఈ జాతీయ సమరాంగణం ఏమిటో, కొలదివారాల్లో ఇ దేవిధంగా రాబోతున్నదో రాజప్రతినిధి వివరంగా చెప్పితే బాగుండేది. ప్రతివారూ యుద్ధానికి ఏదోవకవిధంగా తోడ్పడగలరని రాజప్రతినిధి వుద్దేశమా? అర్హతగలవారంతా సైనికులుగా చేరి ఆత్మదేశరక్షణ చేసుకోటానికి ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందా? స్టేటు కాన్సిల్సులో కుంజా పండితుని పొరరక్షక భట తీర్మానాన్నే ఆమోదించని ప్రభుత్వం ఇందుకు సిద్ధపడుతుందని నమ్మేదెట్లా?

* * *

వెల్లూరు జైలునుంచి కిసాన్ నాయకుడైన శ్రీ యన్. జి. రంగాగారిని ప్రభుత్వంవారు ఎలాంటి షరతులు లేకుండా విడుదలచేసినందుకు సంతోషిస్తున్నాం. వివారణ చేయకుండా ప్రజానాయకుల నీవిధంగా దీర్ఘనిర్బంధంలో వుంచడం తప్పని ప్రభుత్వం ఈనాటికైనా తెలుసుకోటం కొంత మేలు. శ్రీ రంగాగారి కలిసే తిక్కిన డెటినియులందరినీ ప్రభుత్వంవారు వెంటనే వదలివేయాలనికోరుతున్నాం.

* * * *

దేశమొకవైపు యుద్ధభీతితో కలవరం చెందుతూవుంటే మద్రాసు ప్రభుత్వంవారి కిప్పుడు నర్కటి అవకాశం చిక్కింది. కాంగ్రెసు మంత్రివర్గం వారు చేసిన నిబంధనలు సంస్కరించటానికి! మహారాజరాజశ్రీ అనిన్నీ, ఆనరబుల్ అనిన్నీ రకరకాలైన గౌరవ వాచకాలకు బదులు, పురుషులపేర్లకు ముందు 'శ్రీ' అనే గౌరవ వాచకం వాడవలసిందిగా మాజీకాంగ్రెసు మంత్రివర్గంవారి దివరలో ఉత్తరువుచేశారు అప్పటినుంచీ ఆ ఉత్తరువు అమలులోవున్నది. పౌర్ ఇండియన్ లిబరల్ ఫెడరేషనువారెవరో ఇందుకు ఆక్షేపించారట. అందుచేత అడ్వయిజరీ ప్రభుత్వంవారిప్పుడు అందుపై ప్రజాభిప్రాయం తెలుసుకోటానికి బ్రహ్మాండమైన ప్రయత్నం చేస్తున్నారు!

* * *

మ-రా-రా-శ్రీ వుండాలా, లేక మొదటి మూడక్షరాలు పోగా మిగిలిన 'శ్రీ' వుండాలా అనేవిచారణ తప్పితే ప్రభుత్వంవారికి ఈ మహా సందిగ్ధ సమయంలో ఆలోచించదగిన దేశవ్యవహారాలేమీ లేవా? దీన్నే అంటారు రామాయణంలో పిడకలవేట అని.

భారతరాజ్యాంగ సమస్యాపరిష్కారం

సర్ స్టాఫర్డుక్రిప్సును ఇండియాకు పంప యుద్ధమంత్రివర్గ నిర్ణయము

కామన్సుసభలో చర్చిలు ప్రకటన

యుద్ధమంత్రివర్గనిర్ణయమును భారత దేశములో అన్నిపక్షములు అంగీకరించునట్లు క్రిప్సుగారు కృషిసలిపెదరు

లండను, మార్చి 11:—

ప్రభుత్వ ప్రకటన

బ్రిటను ప్రభుత్వంవారీలాను ప్రకటించారు:—

ఇప్పుడు లండనులో లార్డు ప్రీవీసీలుగాను కామన్సుసభ నాయకుడుగాను వున్న సర్ స్టాఫర్డు క్రిప్సుగారు త్వరలోనే ఇండియాకు ఒక ప్రత్యేక కార్యార్థము వెళతారు. ఇండియాలో యిప్పుడేర్పడిన స్థితిని సరిచేయుటకు బ్రిటను ప్రభుత్వమువారేకగ్రీవముగా ఒక పద్ధతిని నిర్ణయించారు. దీనిని భారతదేశంలో అన్నిపార్టీలవారున్నూ ఆమోదించేలాను చేయుటకే బ్రిటను ప్రభుత్వంవారి ప్రతినిధిగా సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఇండియాకు వెళతారు.

ఇండియాలో యుద్ధ పరిస్థితులనుగురించి క్రిప్సుగారు రాజప్రతినిధితోను ప్రధాన సేనానితోను ఆలోచిస్తారు.

భారత రాజకీయ సంస్కరణము నుగురించి బ్రిటను దొరతనమువారిప్పుడు ఏకగ్రీవముగా నిర్ణయించినపద్ధతి విషయంలో భారతరాజకీయ నాయకుల అభిప్రాయములను తెలుసుకొనుటకు క్రిప్సుగారు యిండియాలో అన్నిపార్టీల రాజకీయ నాయకులతో కూడా సంప్రదిస్తారు.

కామన్సుసభలో చర్చిలు ప్రకటన

ఇండియాగురించి బ్రిటను ప్రధానమంత్రి చర్చిలుగారు బ్రిటనుదొరతనంవారి పక్షమున యీవారం కామన్సుసభలో యీ రీతిగా ఒక ప్రకటన చేశారు:—

"జపానువారు యిపుడు దూరపు తూర్పు ప్రాంతంలో బ్రిటిషు మిత్రమండలివారితో యుద్ధము చేస్తూవున్నదున ఇండియా స్థానం హోరులలో గొప్ప విషమస్థితి యేర్పడ్డది. జపానువారిబారినుండి ఇండియాను రక్షించుటకు ఇండియా జీవితంలోని అన్నిశక్తులను యేకముఖంగా చేయవలెనని బ్రిటనుదొరతనమువారిపుడు ముఖ్యంగా కోరుతున్నారు.

1940 సంవత్సరపు ప్రకటన

బ్రిటను దొరతనంవారు ఇండియాలో అవలంబిస్తూ వున్నపద్ధతిని ఆశయములను గురించి 1940 ఆగస్టుసెలలోనే రాజప్రతినిధి ఒక ప్రకటనచేశాడు. ఆ ప్రకటనలో ఈ క్రింది విషయం స్పష్టపరుపబడినది:—

"యుద్ధం ముగిసినతరువాత సాధ్యమైనంత త్వరలోనే ఇండియాలో సంపూర్ణఅధినివేశ స్వపరిపాలనము యేర్పరచబడును. బ్రిటను దేశమునకున్నూ తక్కిన అధినివేశనములకున్నూ యెటువంటి స్వాతంత్ర్యమున్నదో అటువంటి స్వాతంత్ర్యమే ఇండియాకుకూడా వుంటుంది. బ్రిటను దేశమంతోను అధినివేశములతో సర్వవిధములా సరిసమాన సంబంధమైన గౌరవ స్థానమే ఇండియాకుకూడా వుంటుంది. ఇదియాకు తగిన రాజ్యాంగవిధానమును భారతీయులే నిర్ణయిస్తారు. ఇది ఇండియాలో అన్నిపార్టీలుకూడా ఆమోదించదగినదగా వుండవలెను. నిమ్నజాతులకు మొదలైన అన్నిఅల్పసంఖ్యాకసంఘము లకు రక్షణల నేర్పచుటలో బ్రిటను దొరతనమువారు తమ బాధ్యతలను సరిగా నెరవేర్చుట కీరాజ్యాంగ విధానము నిరోధకముగా వుండగూడదు. బ్రిటను దొరతనంవారికిన్నీ ఇండియాలోని సంస్థానాధిపతులకున్నూ యిరువురకు జరిగిన ఒడబడికలు దీనికల్గర్దుకాగూడదు. దాదాపు రెండు శతాబ్దములనుంచి బ్రిటను దేశమువారికి ఇండియాదేశముతో సంబంధముండటవల్ల యేర్పడ్డి సామాన్య విషయములను పరిష్కరించుటకుకూడా బ్రిటను దొరతనమువారు కట్టుబాటు ముండవలెను"

యుద్ధమంత్రివర్గపు స్కీము

1940 ఆగస్టు ప్రకటనలోకంటె యింకా యెక్కువ నిర్ధారణగా వుండేలాగునన్నూ బ్రిటను దొరతనమువారి కేవిధమైన దురుద్దేశము లేదన్న గట్టి నమ్మకము ఇండియాలో అన్నిపార్టీలకు కూడా కలిగేలాగునను బ్రిటను యుద్ధమంత్రివర్గంవారిప్పుడు యేకగ్రీవంగా మరివక స్కీమును నిర్ణయించారు ప్రస్తుతమున్నూ యుద్ధానంతరమున్నూ ఇండియా విషయంలో తామవలంబించదలచిన పద్ధతి యీ స్కీములో స్పష్టంగావుంది. దీనిని ఇండియాలో అన్నిపక్షాలవారుకూడా యేకగ్రీవముగా ఆమోదించవలెను. అన్నిపక్షాలవారికి కూడ సంతృప్తికరమైన విధానమును అమలులో పెట్టకపోతే ఆత్యధికసంఖ్యాకమైన పార్టీవారి కోరికలకు అల్పసంఖ్యాక సంఘాలలో ప్రాముఖ్యతగలసంఘంవారెల్లప్పుడు ప్రతికూలంగానే పనిచేస్తూ వుంటారు. మెజారిటీ పార్టీవారు వకనిర్ణయమును చేసి దానిని అమలులో పెట్టేయెడల ప్రాముఖ్యము గలమైనారిటీ పార్టీవారు దానిని తీవ్రంగా ప్రతిఘటిస్తూ వుంటారు. అందువల్ల దేశంలో శాంతికి కూడా భంగంకలుగుతుంది. నూతనరాజ్యాంగ విధాన మెంతమాత్రము పనిచెయ్యదు.

న్యాయమైన కడటినిర్ణయము

ఈ విధానము ప్రకారము ఇండియాలో పూర్ణస్వపరిపాలనము యేర్పడుటకు మిక్కిలి సహాయకరమైనరీతిగా దీనిని వెంటనే ఆచరణలో పెట్టుటకు కూడా మేము సిద్ధంగా వున్నాము. దీనిని వెంటనే యిటువంటివిషయ సమయములో ప్రకటించిన యెడల దానివలన లాభము కలుగకపోవడము సరికదా అధికమైన నష్టము కూడా కలుగగలదన్న సంశయము మాకిప్పుడు కలిగింది. ఇప్పుడు మేము నిర్ణయించిన విధానమును ఇండియాలో అన్నిపార్టీలవారుకూడా అంగీకరిస్తారనియు భారతదేశరక్షణ విషయంలో అన్నిపార్టీలవారున్నూ మనఃపూర్వకంగా పూనుకు టారనియు గట్టినమ్మకము ముందుగా మాకు కలుగవలెను. మేమప్పుడు నిశ్చయించిన విధానమును మేము ప్రకటించిన పిమ్మట ఇండియాలో ప్రాధాన్యతగల అన్నిపక్షాలవారున్నూ దీని నామోదించి తీరవలెను. వారలాను ఆమోదించకపోయినయెడల ఇండియాలో రాజకీయ సాంఘిక విషయములలో వివాదము మిక్కిలి తీవ్రమగుటకూడా జరగగలదు. శత్రువులు ఇండియాలో ప్రవేశించడానికి సిద్ధంగావున్న యిటువంటి మహాపద్రవకరమైన సమయములో ఇండియాలోని ప్రజలలో యీరీతిగా తీవ్రమైన వివాదము కలిగిన యెడల ఇండియాదేశమునకు మహానర్థకరమగు తప్పకుండా కలుగుతుంది.

సర్ స్టాఫర్డుక్రిప్సుగారిని ఇండియా కుపంప నిర్ణయము

మే మిప్పుడు యేకగ్రీవముగా నిర్ణయించిన విధానమును ఇండియాలో అన్నిపార్టీల వారుకూడా మనఃపూర్వకంగా ఆమోదిస్తారని నిర్ధారణగా తెలుసుకొనుటకు యుద్ధమంత్రివర్గంవారున్నూ లార్డు ప్రీవీసీలున్నూ పార్లమెంటు ప్రజలసభ నాయకుడున్నూ యీ సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఇండియాకు వెళ్లడానికి తానే ముందుగా మంత్రివర్గమువారికి తెలియజేశారు. వీరందరు మంత్రులకందరికీ సంపూర్ణమైన విశ్వాసమున్నది. ఇండియాలో అత్యధిక సంఖ్యాకులుగా వున్న హిందువులు మాత్రమే కాకుండా ముస్లిములు మొదలైన అన్నిమతములవారు కూడా ఈ విధానమును మనఃపూర్వకంగా ఆమోదించేలాగు చేయుటకు బ్రిటను దొరతనంవారి పక్షమున సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఇండియాలో శక్తివంచన లేకుండా పనిచేస్తారు.



రాజప్రతినిధితోను సర్వసేనానితోను సంప్రదించెదరు

ఇండియాలో యుద్ధస్థితిని గురించి క్రిప్సుగారు రాజప్రతినిధితోను భారత ప్రధాన సేనానితోను ఆలోచిస్తారు. ఈ యుద్ధమువల్ల భారతీయులు ఆపదలకు పాలుకాకుండా వారిని కాపాడడములో ప్రధానమైన బాధ్యతను వహించినవారు బ్రిటను దొరతనంవారే అనడానికేమీ సందేహంలేదు. స్వాతంత్ర్యంకోసమే బ్రిటను మిత్రమండలివారిప్పుడు నిరంకుశదేశాలవారితో యుద్ధము చేస్తున్నారు. దాదాపు అయిదేళ్ళనుంచి చీనావారు చీనాలో వంటరిగానే జపానువారిని ప్రతిఘటిస్తున్నారు. ఇప్పటివరకూ ప్రపంచంలో మరే దేశంవారు కూడా యుద్ధంలో చీనావారికి సహాయము చేయుండలేదు. కనుక మిత్రమండలివారిప్పుడు చీనావారి కధికమైన సహాయమును చేయవలెను. ఇండియాదేశమువారుకూడా నిష్కపటంగాను మనఃపూర్వకంగాను ఆత్యధికముగాను యీ యుద్ధములో మిత్రమండలివారికి సహాయము చెయ్యవలెను. ఇతర దేశాలవారి స్వాతంత్ర్యమును నాశనము చేసి ఆ దేశాలప్రజలను నానాక్లేశాలకు పాలుచేయడమే ప్రధానశత్రువుగల శత్రుదేశాలలో జపాను ఒకటియైయున్నది. ఈ త్రోత్తర జపానువారి చుట్టుకై వజ్రఘాతములవంటి ప్రబలమైన ప్రతిక్రియావిధానములకు ఇండియాదేశము ప్రధానకేంద్రముగ నుండవలసిన విషయమును మన మెన్నటికీ మరువకూడదు.

ఒక విజ్ఞప్తి

సర్ స్టాఫర్డుక్రిప్సుగారు సాధ్యమైనంత త్వరలోనే బ్రిటను నుంచి ఇండియాకు వెళతారు. ఇండియాలో క్రిప్సుగారి ప్రయత్నము సఫలము కావలెనని ఈ సభలో (పార్లమెంటు ప్రజలసభ) సభ్యులందరూ కూడా మనఃపూర్వకంగా కోరుతూనే వున్నారని మేము నిర్ధారణగా చెప్పగలము. క్రిప్సుగారిప్పుడు మహత్తమమైన కార్యసాధనకు పూనుకొన్నారు గనుక యిదికొనసాగుటకు లవలేశమైన ప్రతిబంధమును బ్రిటనులోను ఇండియాలోను యెవరూకూడా కలిగించగూడదు. ఇటువంటి ప్రసంగములు ప్రకటనలు ఉపన్యాసములు మొదలయినవాటిని యెవరూకూడా చెయ్యగూడదు. ఇటువంటి ప్రకటనలను చేసేవారందరు క్రిప్సుగారి కార్యభారము మరింత అధికమగుటకు ముఖ్యకారకు లవుతారు.

క్రిప్సుగారిస్థానే ఈడెనుగారు పని చేయుట

క్రిప్సుగారు మళ్లీ లండనుకు వచ్చేవరకు లండనులో క్రిప్సుగారిస్థానంలో విదేశకార్యదర్శి ఈడెను గారు సమర్థవంతముగా పని చేస్తారు."

చర్చ జరుప ఇది సమయము కాదు

చర్చిలుగారి ప్రకటన వెలువడినవెంటనే సభలో యీ రీతిగా ప్రశ్నోత్తరములు జరిగాయి.

పాతికు లారెన్సుగారు లేబరు యీలాగు చెప్పారు.

"నేడు యీ సభలో వున్న వారందరూకూడ ప్రధానమంత్రి ఇండియాను గురించి చేసిన ప్రకటన యేకాగ్రతతో విన్నారనడానికేమీ సందేహంలేదు. ఈ ప్రకటన సభ్యులందరు సానుకూల్యముగా చదవి దానిని బాగా అవగతము చేసికొన్న పిమ్మటనే యీసభలో దీనినిగురించి చర్చ జరగవలెనుగాని వెంటనే చర్చ జరుగుటకూడదని బ్రిటిషు లేబరు పార్టీకిచేరిన సభ్యుల అనుమతితో నేనీసభలో చెబుతున్నాను

సభ్యుల సందేహాలు

పిన్సెలుగారు:—(లేబరు) "క్రిప్సుగారు ఇండియాలో వివిధ పక్షాల నాయకులతో 1940 ఆగస్టు ప్రకటనపైననే ఆధారపడి చర్చిస్తారా? అనగా యుద్ధము బ్రిటను మంత్రివర్గమువారు నిర్ణయించిన తాత్కాలిక విధానములపైని ఆధారపడి చర్చిస్తారా?"

ప్రశ్న:—సర్. హెచ్. ఓనెయిలు గారు:— క్రిప్సుగారు ఇండియాలోని ప్రజలలోనున్న వర్గాలవారి ప్రతినిధులతోను సంస్థానాల ప్రతినిధులతో కూడా ఆలోచిస్తారా?

చర్చిలు గారు:— "అవును. ప్రజాలవారితోను సంస్థానాల ప్రతినిధులతోను కూడా క్రిప్సుగారు ఆలోచిస్తారు. ఈ సమయంలో క్రిప్సుగారికి సేవ్న స్వాతంత్ర్యములు యిచ్చాము.

సర్. హెచ్. హారిసను (లిబరలు):—

ఈసభలోని సభ్యులకందరికీకూడా క్రిప్సుగారియందు సంపూర్ణ విశ్వాసము వున్నది. క్రిప్సుగారు వహించిన కార్యభార మపారమైనది. దీనిలో వీరికి సంపూర్ణ విజయము కలుగుగాక యని సభ్యులందరూ మనఃపూర్వకముగా కోరుతున్నారు.

(హర్షధ్వనులు)

ప్రభువులసభలో

లండను, మార్చి 11:—

పార్లమెంటు ప్రజలసభలో ప్రధానమంత్రి చర్చిలుగారు నేడు చేసిన ప్రకటనను ప్రభువులసభకు నాయకుడైన క్రాన్‌బోర్న్ ప్రభువు చదివాడు. దీనిని గురించి చర్చ జరుగలేదు.

నూతన ప్రకరణం

లండను, మార్చి 11:—

రాయిటరు పార్లమెంటరీ విలేఖరి యిట్లు తంతివార్తను పంపారు.

పార్లమెంటు సభలో చర్చిలుగారు ఇండియాను గురించిన ప్రకటనం మిక్కిలి స్పష్టంగా మామూలుకంటె చాలా ఆలస్యంగా చదివారు. అందువల్ల ఏడునిముషాలు పట్టింది. భారత రాజ్యాంగచరిత్రలో దీనివల్ల ఒక నూతన ప్రకరణము ప్రారంభమయినది. ఈ వారంలోనే దీనిని గురించి చర్చించవలెనని రెండు సభలవారూ కూడా కోరారుగాని ప్రస్తుతము దీనినిగురించి చర్చించకూడదని ప్రధానమంత్రి కోరినందున అందుకు రెండుసభలవారూ కూడా అంగీకరించారు. క్రిప్సుగారి ప్రయత్నము కొనసాగవలెనని లేబరు, లిబరలు పార్టీలవారు మాత్రమేకాకుండా కన్సర్వేటివు పార్టీవారుకూడా మనఃపూర్వకంగా కోరుతూనే వున్నారు.

అమెరికాగారి కృషి

మంత్రివర్గంవారి సభలలో దీనిని గురించి చర్చలు జరిగినప్పుడు ఇండియా మంత్రి అమెరీగారు కూడా చాలా కృషి చేశారు.

భారత రాజకీయ సమస్యను వెంటనే పరిష్కరించవలెనని క్రిప్సుగారు మనఃపూర్వకంగా కోరుతున్నారు గనుక న్యాయశాఖలోను, డిప్లమాటిక్షశాఖలోను తమకు వున్న మిక్కిలి గొప్ప సామర్థ్యమంతటినూ క్రిప్సుగారు వుపయోగపరుస్తారు. క్రిప్సుగారు ఇండియాలో తన స్వతంత్ర అభిప్రాయములను వెల్లడించరు. ఈకొత్తవిధానము పైని యిండియాలో వివిధపార్టీలవారి అభిప్రాయములను తెలుసుకొంటారు.

ఇండియాలో యేదోయొక మిక్కిలి పెద్ద పార్టీని మాత్రమే సంతృప్తిపరచవలెనన్న వుద్దేశము బ్రిటను దొరతనంవారి కెంతమాత్రము లేదు. అన్నిపార్టీలవారిని కూడ సంతృప్తిపరచడమే దొరతనంవారి ముఖ్యోద్దేశము అని చర్చిలుగారు స్పష్టంగా చెప్పారు.

ఇండియాలో క్రిప్సుగారి ప్రయత్నము యొక్క ఫలితము తేలేవరకు పార్లమెంటు సభలలో దీనినిగురించి చర్చజరగదు.

మదరాసు సముద్రతీరం

రాత్రులు చేవలంపట్టరాదు

సైనికాధికారి ప్రకటన

మదరాసు, మార్చి 11:—

ఇండియా డిఫెన్సురూల్సు చట్టం 49 (1) రూలుప్రకారం మదరాసు జిల్లాకలెక్టరుగారు యిట్లుఉత్తరువు చేయుచున్నారు.

సాయంకాలం దీపాలు పెట్టినప్పటినుండి సూర్యోదయం అగువరకు పట్టి పడవలును, చేపల పట్టువాలును, ఏకంవారుగూడ మదరాసు సముద్రతీరానికి ఒకమైలు లోపుగగాని, హార్బరులేవులకు ఒకమైలు లోపుగాగాని తండియార్పేటకు ఉత్తరం 1 మైలు నుండి, అడయారునది దక్షిణానికి 2 మైళ్లు లోపుగ రాగూడదు.

ఈ ఉత్తరవు నల్లంఘించినచో ప్రమాదమునకు తుపాకి గుండ్లకు గురియగుదురు.

మదరాసు ఆర్డినెన్సులు

మదరాసు, మార్చి 12:—

శిక్షల వృద్ధి ఆర్డినెన్సు (యిదివరకు ప్రకటించబడినది) 3 నుండి 7 శిక్షలవరకు మార్చి 12వ తేదీనుండి మదరాసురాష్ట్రంలో అమలు జరుగునట్లు ప్రభుత్వంవారు యీవారం గెజిటులో ప్రకటించిరి

స్పెషలు క్రిమినల్ కోర్టుల ఆర్డినెన్సు అమలుజరుపుటకు అన్నితగిన స్పెషలు జడ్జీలుగా రెండేళ్లు స్వతంత్ర సెషన్సు జడ్జీలు, అడిషనలు సెషన్సుజడ్జీలు అందరు నియమింపబడిరి.

యీ ఆర్డినెన్సు ప్రకారం స్పెషల్ మేజస్ట్రీటుల కొప్పగింపబడిన అధికారాలను రెండేళ్లు స్వాధీనగల జిల్లా జడ్జీలు, సబుడివిజనలు మేజస్ట్రీటులు, చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రీటులు, జిల్లాగల ప్రెసిడెన్సీ మేజస్ట్రీటులు అందరు ఉపయోగించుచున్నారు.

యుద్ధ నేరాల ఆర్డినెన్సులో 1-3 సెక్షనులలో పేర్కొనబడినటువంటి నేరాలు చిత్రహింస చేయవలసిన కార్మికులకు తరగతుల వైద్యోద్యోగులకు ప్రభుత్వంవారు ఉత్తరువు చేశారు. ఆ వైద్యుల, వైద్యాలయముల జాబితా యీ వారం గెజిటులో ప్రకటించబడినది.

అనంతపురముజిల్లా వ్యవసాయాభివృద్ధి సంఘము

పీరియాడికల్ సమావేశంలో స్థాపింపబడుట

పనప్రతిష్ఠను ప్రోత్సహింప ఏర్పాటులు

(స్వకీయ విలేఖరి)

అనంతపురము, మార్చి 7:—

ఈదినము జిల్లాకలెక్టరు శ్రీ యం ఎస్. శివరామన్ గారి అధ్యక్షతను సమావేశమైన జిల్లా పీరియాడికల్ కాన్ఫరెన్సులో ఈ జిల్లాలో నూతనపద్ధతుల ననుసరించి వ్యవసాయాభివృద్ధి గావించుటకు రైతులకు గడిచిక్కులను తొలగించి తగిన ప్రోత్సాహమిచ్చుటకు జిల్లా వ్యవసాయసంఘము నొకటి స్థాపింప సంకల్పింపబడెను. సమావేశమునకు వివిధశాఖల ఉద్యోగులు శాసనసభ్యులు రైతుప్రముఖులు వచ్చియుండిరి. సంఘస్థాపనవల్ల గల్గు ఉపయోగములను గురించి యు, హిందూపురంతాలూకా సంఘ కార్యక్రమమును గురించియు శ్రీ యల్. వెంకటనారాణప్ప, శ్రీమానేపల్లి సంజీవరెడ్డి గారలు విశదపరచి ఆయాశాఖల ఉద్యోగులు సంఘమువారికి తగిన సహకారము చూపవలెనని కోరిరి. జిల్లాసంఘపు నిబంధనలను తయారు చేయుటకును, సంఘసభ్యులను ఎక్కువ మందిని చేర్చుటకును జిల్లాకలెక్టరు అధ్యక్షులుగ ఒక ఉపసంఘం నేర్పాటు చేయబడెను. దానికి జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరుగారు కన్వీనరుగ శ్రీ యం. నారాయణరావు ఎం. ఎల్. సి. గారును కార్యదర్శులుగను రావుసాహెబ్ దొంతి భీమయ్యశెట్టి గారును తరిమల సుబ్బారెడ్డిగారును సభ్యులుగను నియమింపబడిరి. సంఘ కార్యనిర్వహణమునకు గాను భీమయ్యగారు 250 రు॥లును టి. సుబ్బారెడ్డిగారు నూరురూపాయల విరాళమును ప్రకటించిరి.

చెట్లునాటు ఉద్యమము

గ్రామగ్రామములోను కిలైనన్ని చెట్లు నాటించి తోపులు వేయునట్లు ప్రజలను ప్రోత్సహించుటకును, ఆ విషయములో ఎక్కువ శ్రద్ధ చూపునట్టి గ్రామమున కొక బహుమానమిచ్చుటకును ఆగస్టునెలలో కార్యక్రమము నుపక్రమించుటకును తీర్మానింపబడెను.

వస్తుప్రదర్శనశాల కార్యదర్శి నివేదిక

గ్రామపరిశ్రమల వస్తుప్రదర్శనశాలా కార్యదర్శి ఎం. నారాయణరావు ఎం. ఎల్. సి. గారు, వస్తుప్రదర్శనశాలా కార్యక్రమ నివేదికను తెలియపరచి ఈ జిల్లాలో గాజుల పరిశ్రమమును కాగితముల పరిశ్రమాభివృద్ధికిని ఎక్కువ అవకాశములున్నవని సూచించిరి. ఆ యవకాశములను గురించి సరియగు విచారణ జరుపుటకు కూడ సమావేశమున తీర్మానింపబడెను.

అనంతపురంజిల్లా టీచర్సుగిల్డు

అనంతపురము, మార్చి 9:—

సి. డి. కాలేజి ప్రిన్సిపాలు రావ్‌సాహెబ్ సి. డి. యస్. శెట్టిగారి అధ్యక్షతను అనంతపురము జిల్లా టీచర్సు గిల్డు 11 వ వార్షిక సమావేశము 7 వ తేది జరిగెను. జిల్లాలోగల సెకండరీ స్కూళ్లనుండి అనేకమంది ప్రతినిధులు వచ్చియుండిరి.

అనంతపురము హైస్కూలు హైడ్మాస్టరు శ్రీ టి. యస్. రాజగోపాల అయ్యంగారు బి. ఎ. ఎల్. టి గారు సభ్యుల నాహ్వానించిరి. జిల్లా విద్యాధికారి శ్రీ యస్. కృష్ణస్వామిగారు వివిధ దేశములలోని విద్యాపద్ధతులను గురించి ముచ్చటించిరి. (స్వ. వి.)

రాజమహేంద్రవరములో పెద్దఇంటి వివాహములు

మార్చి 8:—

గంగోలు ఎస్టేటు జమీందారుగారగు శ్రీ హనోలా పీరభద్రయ్యగారి ప్రథమపుత్రుడు శ్రీ వెంకట సూర్యనారాయణరావుకును శ్రీ బులుసు పాపయ్యశాస్త్రిగారి కుమార్తె శ్రీమతి కామేశ్వరమ్మకును నిన్న ఉదయము పెండ్లిసమార్తె తండ్రిగారింటిదగ్గర, వివాహము జరిగెను.

కాంగ్రెసు నాయకులగు శ్రీ పెనుమర్తి వెంకటనరసింహంగారి ద్వితీయ పత్రిక శ్రీమతి భారతీదేవికిని, అమలాపురం వాస్తవ్యులగు శ్రీ పరాసేని తమ్మేశ్వరరావుకును నిన్న ఉదయము, ఆత్రేయపురములో శ్రీ ఉండవిల్లి శంకరకోటీశ్వరరావుగారి యింటి వద్ద వివాహము జరిగెను. (స్వ. వి.)

గుంటూరుజిల్లా ఆంధ్రసభ స్థాయీసంఘము

నూతన కార్యవర్గపుటెన్నికలు

జిల్లామహాసభ జరుప ఏర్పాటులు

(స్వకీయవిలేఖరి)

తెనాలి, మార్చి 9:—

గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ స్థాయీసంఘసమావేశము గుంటూరులో శారదానికేతనంలో నిన్నమధ్యాహ్నం 2 గం॥కు శ్రీ గుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రి గారి అధ్యక్షతను జరిగినది. ప్రథమమున కార్యదర్శి శ్రీ గరికపాటి నేతుమాధవరావుగారిచే కార్యదర్శి నివేదిక జదువబడి ఆమోదింపబడెను.

తరువాత 4 వ గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభను జరుపు విషయములో బాపట్లగారు జరుపుకడి లేనిది తెలుసుకొని రిపోర్టు 20-3-42 లోపల ప్రధాన కార్యదర్శిగారికి పంపుటకు క్రిందివారిని ఉపసంఘముగా నియమించిరి. 1. గుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రి 2 చుట్టి నరసింహారావు, 3. శాఖమూరి సూర్యనారాయణగార్లు సదరు మహాసభి బాపట్లవారు గావింపనియెడల తెనాలిలో జరుపుటకు అనుజ్ఞ నివ్వవలసినదిగా కోరిన శ్రీ కొమ్మూరి కాశీవిశ్వనాథం శ్రేష్ఠిగారి ఆహ్వానమును అంగీకరించుచు సదరు మహాసభికు ప్రారంభికులుగా సర్ విజయానంద గజపతి మహారాజ కుమార్‌గారిని ఆహ్వానించుటకు ప్రధాన కార్యదర్శిగారి కధికార మొసంగుచు తీర్మానించిరి.

నూతన కార్యవర్గము

ఈ క్రింది వారు గుంటూరు జిల్లా ఆంధ్ర సభకు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి.—

అధ్యక్షులు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు; ఉపాధ్యక్షులు శ్రీ కొమ్మూరి కాశీవిశ్వనాథం శ్రేష్ఠి, కాసు బ్రహ్మానందరెడ్డి, కోడూరు లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శి శ్రీ గరికపాటి నేతుమాధవరావు; సహాయ కార్యదర్శులు గుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రి డా॥ చుండు సుబ్బారావు; కోశాధిపతి శ్రీ ఉప్పుటూరు పున్నారావు శ్రేష్ఠిగారు తాలూకాలవారిగా సభ్యులు ఎన్నుకోబడిరి. రాష్ట్రసభకు 26 మంది సభ్యులు తాలూకా వారుగ ఎన్నుకోబడిరి. హరిజన మహమ్మదీయ స్త్రీ స్థానములకు తాలూకాలవారిగా సభ్యులను ఎన్నుకొనిరి. 4 వ గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ 8-4-42 వ తేదీనసే జరుపుటకు నిశ్చయింపబడెను అధ్యక్షులకును తదితర సభ్యులకును పూర్వపు అధ్యక్షులు శ్రీ రావు బహదూరు తెల్లాప్రగడ జాలయ్యశ్రేష్ఠిగారికిని శ్రీ గళ్లపల్లి పున్నయ్యశాస్త్రిగారికిని వందనము లర్పించిరి.

వంతెనక్రింద రక్తసిక్త వస్త్రములు

హోస్పేటదగ్గర కనిపించుట

బళ్లారి, మార్చి 8:—

హోస్పేటదగ్గర వడ్రహల్లిగ్రామ సమీపములో నొక వంతెనక్రింద, ఒకమనిషిరక్తసిక్త వస్త్రములు, కొన్ని కాగితములు గతబంధవారం కనిపింపగా, ఏదో ఘాతుకము జరిగియుండునని పోలీసులచే అనుమానింపబడుచున్నది. 550 క్రి. ప్రా. కోడు క్రింద కేసు రిజిస్టరు చేసుకొనబడి దర్యాప్తు చేయబడుచున్నది.

వస్త్రములు పురుషులు ధరించునవి; ఆ ప్రదేశమందలిరాళ్ళపైరక్తపు మరకలున్నవి. ఒక బౌండుపుస్తకము కొన్ని పోస్టుకార్డులు కూడ కనిపించెను. ఆ పుస్తకములో యీ క్రింది విలాసము వ్రాయబడియుండెను:- "రాఘవాచారి, మతురాధవాన్; బోర్డింగు అండ్ లాడ్జింగ్ హౌసు, పూనా."

కార్డులమీద వ్రాత హిందీలో "రామదాస్, లక్ష్మణదాస్, భవనగర్" అని వున్నది.

మానవదేహము కాని, తత్సంబంధమైన భాగముగాని ఏమియూ అచ్చట కనుపింపలేదు.

మునసబుతండ్రి హత్య

ఆటూరు తాలూకా చిప్పగిరి ఇలాకా శింగపురం గ్రామమునసబు తండ్రియగు కొట్టూరి హంపన్న అనువాని శిరస్సు పెక్కుగాయములతో హత్యయొనరింపబడి ఒక పొలములో పడియుండగా కనుగొనబడెను. పోలీసువిచారణ జరుగుచున్నది.

"పులిపాటి రామమూర్తి" గంగవరం

"పులిపాటి రామమూర్తి, Xంగవరం" (పశ్చిమ గోదావరిజిల్లా) అని విలాసము నొసగిన ఒక మధ్యవయస్కుడగు పురుషుడు ఇప్పుడు స్థానిక సబ్‌జైలులో బందీగానున్నాడు. ఇతడనామధేయుడై గురువారము పోలీసువారిచే ఆరెస్టుకావింపబడెను. తన విలాసవైనములను తెలుప నిరాకరించెనని ఆరోపింపబడెను. ధర్యాప్తు జరుగుచున్నది. 15 దినములవరకూ జైలు రిమాండులో నుంచబడును. (స్వ. వి.)

ఆంధ్రమహాసభ ప్రాథమికసంఘము

గుంటూరుజిల్లా తెనాలి తాలూకాసభ

తెనాలి మార్చి 15:—

ఈ క్రిందివారిచే ఆంధ్రమహాసంఘము స్థాపింపబడినది:—

అధ్యక్షులు శ్రీ చుక్కపల్లి వెంకటసత్యనారాయణచౌదరి. ప్రధాన కార్యదర్శి శ్రీ డా॥ చుండు సుబ్బారావు, సం॥ కా॥ నల్లూరి వెంకటరామయ్యగార్లు-గుంటూరు.

కారుమూరు

అధ్యక్షులు శ్రీ ఆయవంపూడి బసవయ్యగారు, కార్యదర్శి వేంకట కృష్ణమూర్తిగారున్నూ.

భట్టిప్రోలు

అధ్యక్షుల:— ఎల్లాప్రగడ సత్యనారాయణగారు.

కార్యదర్శి:—భట్టిప్రోలు హనుమంతరావుగారు.

పూడివాడ

అధ్యక్షులు:—ఎల్లాప్రగడ అనంతపద్మనాభయ్యగారు.

కార్యదర్శి:—పద్యాల బాలకృష్ణయ్యగారు.

మదనపల్లి తాలూకా కాంగ్రెస్ సంఘం

మదనపల్లి, మార్చి 7:—

మదనపల్లి తాలూకా కాంగ్రెస్ కమిటీకి ఎన్నికలు శ్రీయుత టంగుటూరి గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీయుత యస్. మురాద్ సాహెబ్‌గారు ప్రసిడెంటుగను, శ్రీ ఓలేటి వెంకటకృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగను, శ్రీ టి. వెంకటప్పసహాయ కార్యదర్శిగను శ్రీయుతులు టి. యస్. రామకృష్ణారెడ్డిగారు యస్. రాధాకృష్ణయ్యగారు టి. బి. సుబ్బరావుగారు కె. వరదప్పగారు, ఆకుల అప్పల్లగారు, టి. గోపాలకృష్ణయ్యగారును, టి. యం. శ్రీనివాసరావుగారును మెంబర్లుగ నెన్నుకొనబడిరి శ్రీయుత యం. వి. పాపన్నగుప్తగారిస్థానే శ్రీయుత టి. యం శ్రీనివాసరావుగారి నెన్నుకొనిరి. (స్వ. వి)

పత్తికొండ తాలూకా పశుప్రదర్శనము

పెరవలి,(పత్తికొండ తాలూకా) మార్చి 11:-

మార్చి 5,6 తేదులయందు పెరవలిగ్రామమున రథోత్సవ సమయమందు పత్తికొండ తాలూకా వ్యవసాయశాఖవారు పశుప్రదర్శనము జరిపిరి. 5 తేదీన జిల్లా వ్యవసాయాధికారియగు జనాబ్ ఏ గులాం అహమ్మద్‌గారు ప్రదర్శన ప్రారంభోత్సవమును జరిపిరి శ్రీ వనం శంకర శర్మగవిగారు రైతుల వ్యవసాయ మభివృద్ధి జేయవలెనని ఉపన్యసించిరి తాలూకా వ్యవసాయ శాఖాధికారి శ్రీ లక్ష్మీ నారాయణ పంతులుగారు వ్యవసాయమునగూర్చి పంటలనుగూర్చి తెల్పిరి. 6 తేదీ సాయంకాలం డిస్ట్రిక్టుకలెక్టర్ జి కొండయ్య బి. ఏ. గారి అధ్యక్షతక్రింద నొకసభి జరుపబడెను. అందున ఆరోగ్యమగు పశువులకు బహుమతులు ఇవ్వబడెను. (స్వ. వి.)

సామర్లకోటలో బర్మా రక్షణార్థులకు సహాయం

సామర్లకోట, మార్చి 10:—

ఈ నగరములో శ్రీ యండ్రు సత్తిరాజుగారి నాయకత్వమున బర్మా రక్షణార్థులకు సహాయ మొనర్చుటకు ఒక సంఘము స్థాపింపబడినది. ఈ సంఘమువారు రైల్వేలలో పోవు ప్రయాణికులవద్ద చందాలు వసూలుచేసి సామర్లకోట స్టేషనుఫారమునమీద రంగూను రక్షణార్థులకు భోజనము పెట్టుచున్నారు. రైల్వే అధికారులు కూడ ఈ విషయమున అన్నివిధముల సహాయపడుచున్నారు. (జ. వి.)

తెనాలిలో గొప్పయింటి వివాహము

తెనాలి, మార్చి 9:—

తెనాలి అయితానగరప్పాలెంలో కమ్మవంశమునకు జెందిన శ్రీ నన్నపనేని పున్నయ్యచౌదరిగారి ద్వితీయ సోదరుడు చి॥ గోపాలరావునకును, శ్రీయుత జాగర్లమూడి రామయ్య చౌదరిగారి ద్వితీయపుత్రిక చి॥ సౌ॥ రాజబాబమ్మకును వివాహము 6 వ తేదిన కారంచేడు గ్రామంలో కన్యాజాత గృహమున అతి వైభవముగా జరిగినది. పలువురు కవులు సంస్థలవారు వధూవరుల నాశీర్వదించుచు పద్యములను జదివిరి. (స్వ. వి.)

మా హైదరాబాదు లేఖ:

హుమ్నాబాదులో హోలీపండుగ కొట్లాట

హైదరాబాదులో చీనాదినం

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, మార్చి 9 —

హోలీపండుగనాడు హుమ్నాబాదులో హిందు ముసల్మానులమధ్య కొట్లాట జరిగినట్లును 8 గురికి దెబ్బలు తగిలినట్లును అందులో 3 గురు కొట్లాట జరిగిన స్థలమునను, మరి నొకడు గుల్బర్గా వైద్యశాలలో మరణించినట్లును, శాంతి నెలకొల్పబడినట్లు ప్రభుత్వ ప్రకటనశాఖవారు ప్రకటించుచున్నారు.

చీనా దినము

హైదరాబాదు సికిందరాబాదులలో చీనాదినము జరుపబడినది. ఉస్మానియా విశ్వవిద్యాలయములోనను, హనుమత్ కంజిలోను సభలు జరిగినవి.

నిజాంస్టేటు రైల్వే కార్మికుల యూనియను

ఉత్సవములనుగాని, సభలగాని జరుపకూడదని రైల్వే యూనియనుపై కల నిర్బంధముయొక్క గడువును గౌరవనీయులగు రసిడెంటుగారు మరి రెండునెలలకు హెచ్చించుచు ఆజ్ఞల నొసంగిరి.

ఉస్మాన్ సాహిమిల్లు నాందేడు

ఉస్మాన్ సాహిమిల్లు కార్మికులు యుద్ధమువల్ల వస్తువులధరలు హెచ్చినందువల్ల తమ కూలిని హెచ్చు చేయవలెనని మిల్లుఅధికారుల కోరిరి. కోరికనెరవేరనందున సమ్మెకట్టినట్లును నిజాంప్రభుత్వ ప్రధాన మంత్రులైన భత్తారీసవాబుగారికి తమ నష్టములను, కోరికలు తెలుపుచూ తంతిపంపినట్లును తెలియుచున్నది.

గ్రంథనిషేధము

'ఆజాద్ పతిక్' అను హిందీగ్రంథమును బ్రిటిషుప్రభుత్వవిరుద్ధములను పాటలున్నందువల్ల నిజాంరాష్ట్రములోనికి రాకూడదని ప్రభుత్వమువారు నిషేధించినట్లు తెలియుచున్నది. గ్రంథము మధ్యరాష్ట్రములలోని నరసింగపూరులో అచ్చువేయబడ్డది. పయ్యన్ కాసిమలీగారు ప్రకటనకర్తలు.

అఖిలభారత కిసాను సభాధ్యక్షుల విడుదల

భారతీదేవి రంగాగారిని పాట్నాకు రమ్మనికోరుట

నిడుబ్రోలు, మార్చి 10:—

అఖిలభారత కిసానుసభ అధ్యక్షులగు శ్రీ స్వామి సహజానంద సరస్వతిగారు హజారీబాగు జైలునుండి ఆదివారంరోజున విడుదల చేయబడిరి. నిడుబ్రోలులోనున్న అఖిలభారత కిసాను భి ఆఫీసుకు తమ విడుదల విషయం తంతినిచ్చుచూ కార్యదర్శి భారతీదేవి రంగాగారిని తమ ఆశ్రమము పాట్నా (బీహారు)లో తమను కలుసుకొనుమని కోరిరి. శ్రీమతి భారతీదేవి రంగాగారు తమకు అనారోగ్యముగానున్నందున ప్రస్తుతం రాజాలననియు అధ్యక్షులగు శ్రీ సహజానందగారు విడుదలయినందున వారికి హృదయపూర్వక ఆహ్వానము సంతోషము అందజేసిరి. (స్వ. వి.)

బరంపురంలో ఎ. ఆర్. పి. ఏర్పాటులు

మునిసిపలు కౌన్సిలుసభ్యులతో ఎ. ఆర్. పి. ఆఫీసరు సంప్రదించుట

బరంపురం, మార్చి 10:—

గత దినము సాయంత్రము బరంపురం మ్యునిసిపలు కౌన్సిలు సమావేశము జరిగెను. ఎ. ఆర్. పి. ఆఫీసరు సభకు వచ్చి ప్రస్తుత తీవ్రయుద్ధ పరిస్థితుల ననుసరించి పౌరజనరక్షణ పట్ల ఆయా వార్డుల కౌన్సిలర్సు ఏ మేమిచేయవలయునో వివరించిరి. బ్రెంచౌన్ త్రవ్వించుట, విమానదాడి సందర్భములో గాయపడిన వారికి చికిత్సా ఏర్పాటులు, నశించిపోయిన వారిని మోసుకొనిపోవుట, ఆహారపదార్థముల సరఫరాకు ముఖ్యసెంటర్సునందు స్టోర్సులు పెట్టించుట మొదలగు అంశముల చర్చించిరి. కౌన్సిలర్సుకు గల బాధ్యతలు కూడ చెప్పిరి. ఎ. ఆర్. పి అమలు పరిచిన స్థలములలో సెంట్రలు గవర్నమెంటువారి శాంక్షను బరంపురం, గోపాలపురం, ఛత్రపురం ప్రాంతములకు కూడా యొడంగబడేటట్లు ఏర్పాట్లు జరుగునని అభయమిచ్చిరి. (స్వ. వి.)

కీ॥ శే॥ జనాబు మహమ్మద్ అబ్బర్ సాహెబుగారు

మార్కాపురం, మార్చి 9:—

కర్నూలు జిలాబోర్డు సభ్యులును, రిటైర్డు పోలీసు సబ్బిన్స్పెక్టరును కీ॥ శే॥ నాథం వాస్తవ్యులును అగు జనాబు మహమ్మద్ అబ్బర్ సాహెబుగారు కొంతదినములుగ జబ్బుచేసుండి వాలఁగుదినములక్రితం దివంగతులైరి. (స్వ. వి)

చేనేత పారిశ్రామికులకు నూతన గ్రామనిర్మాణము

గుంటూరు జిల్లా కలెక్టరుగారు శంఖుస్థాపనోత్సవము జరుపుట

(స్వకీయవిలేఖరి)

రేపల్లె, మార్చి 10:—

రేపల్లెకు 88 మైళ్లదూరమున నున్న కూచిపూడి గ్రామము సమీపమున ఈ ప్రాంతమందలి చేనేతపారిశ్రామికులకు 200 నూతన గ్రామము నేర్పరచుకొన తీర్మానించుకొని దానికి శంఖుస్థాపనము జరుపగ గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ అచ్యుతి మీనన్‌గారిని ఆహ్వానించిరి.

నిన్న సాయంకాలము శంకుస్థాపనజరుప కలెక్టరుగారు వచ్చిరి. చేతినేతపారిశ్రామికుల తరపున శ్రీ దామర్లరమాకాంతంగారు స్వాగత మొసగి ఆప్రాంతమునందలి 70 ఎకరముల బంజరు భూమిని గ్రామస్థులకే శాశ్వతముగ నొసగవలెనని కోరిరి. నూతనముగ నిర్మింపబడు గ్రామమునకు అచ్యుతపురమని పేరు పెట్టతీర్మానించుకొనినట్లు చెప్పిరి.

కలెక్టరుగారు శంకుస్థాపన జరుపుచు వారి కోరికలను శ్రద్ధతో పరిశీలింప వాగ్దానమొసగిరి.

శిల్పాచార్యుని బహుమతి

శిల్పాచార్య అందె సుబ్బరాయుడుగారు కుట్టుపనిలేకుండా మగ్గంమీద చేసిన కోటు, పర్సు నిక్కరులను శ్రీ కలెక్టరుగారికి బహుమతిగ నొసగిరి.

బందరు లేడీసు రిక్రియేషను క్లబ్బు వార్షికోత్సవము

బందరు, మార్చి 9:—

బందరు లేడీస్ రిక్రియేషన్ క్లబ్బువారి 16 వ వార్షికోత్సవము 7 వ తేదీని మిస్ ఏ. పి. తింగమ్మాళ్, బి. ఏ. యల్. టి. గారి అధ్యక్షతను జరిగెను. కార్యదర్శిని శ్రీమతి బి. దమయంతీ దేవిగారు గత సంవత్సరపు రిపోర్టును నివేదించిన తర్వాత డాన్సు, ఫార్సు మొదలైనవి జరుపబడెను. మిస్ యన్. సరస్వతీబాయిగారు వీణ పాటకచ్చేరి జేసిరి. పాండవవిజయములోని ఒక సీనును క్లబ్బు సభ్యురాండ్రు ప్రదర్శించినదానిల్లాడుర్యోధనుడు పాత్రము వహించిన మిసెస్. ఏ. నాంచారమ్మగారికి రజతపాత్రను బహుమతి ఇవ్వబడెను. క్లబ్బువారు జర్పిన వార్షికపోటీ ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులను అధ్యక్షురాలు ఇచ్చిరి. అధ్యక్షురాలి అంత్యోక్తుల తర్వాత సభ ముగిసెను.

నిన్న సాయంకాలము జరిగిన క్లబ్బు సాంవత్సరిక మహోత్సవసభలో మిసెస్ ఏ కోటమ్మగారు అధ్యక్షురాలుగను, మిసెస్ ఏ భాస్కరమ్మ గారు కార్యదర్శిగను, మరొకొందరు శాశ్వతసభ్యురాండ్రు గల సంఘ సభ్యురాండ్రుగను ఎన్నుకొనబడిరి. సభ్యులకు అల్పాహారము దొసగబడెను. (స్వ. వి.)

చైనాదినము

ఆంధ్రదేశంలో సభలు

[మా విలేఖరులకద్దమండి]

శనివారము 7 వ తేదిన ఈ క్రిందిగ్రామములలో చైనా దినోత్సవములు జరుపబడినట్లు మా విలేఖరులు వ్రాయుచున్నారు:—

చిత్తూరులో జిల్లా కలెక్టరు యం. వి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను, కడపలో కలెక్టరు రంగనాథనుగారి అధ్యక్షతను, పార్వతీపురములో జిల్లాకోర్టు మునసబు వి. పోలారెడ్డి గారి అధ్యక్షతను, ఎలమంచిలిలో జిల్లాకోర్టు మునసబు కస్తూరి సుబ్బారావుపంతులుగారి అధ్యక్షతను, భీమునిపట్నంలో డిప్యూటీ తహశీలుదారు వి. వీరభద్రరావుగారి అధ్యక్షతను, పత్తికొండలో బి. రామచంద్రరావుగారి అధ్యక్షతను, నరసాపురంలో సబ్‌కలెక్టరు యస్ సుబ్రమణ్యంగారి అధ్యక్షతను చీరాలలో యస్. వి. సుబ్బారావుగారి అధ్యక్షతను, పొన్నూరులో సబ్ మాజిస్ట్రేటు కె. కోటీశ్వరరావు గుప్తగారి అధ్యక్షతను, సుళ్ళూరుపేటలో పి. రంగారావుగారి అధ్యక్షతను సభలు జరుపబడినట్లును చైనాకు తోడ్పడవలయునని తీర్మానములు గావింపబడినట్లు వార్తలు వచ్చినవి.

అనంతపురం మండల వాల్మీకిమహాసభ

కదిరి, మార్చి 10:—

అనంతపురం మండల వాల్మీకి మహాసభి కార్యకర్తసమావేశము ఈ గ్రామములో శ్రీ పప్పూరి రామాచారిగారి అధ్యక్షతను జరిగినది. సంఘసంబంధవలు తయారుచేయ ఒక ఉపసంఘము నియమింపబడెను. సంఘసంరక్షణలను గురించి చర్చలుజరిగి కొన్ని తీర్మానములు చేయబడెను. సంఘములో బహుపత్నీత్వము ఏర్పరచుచున్నది అంతమొందవలెనని తీర్మానింపబడెను. (జ. వి.)

రూ. 50,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయనగు మా "లండన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయకుండునుందు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయబడునను. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "లండన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల లండన్ న్యూగోల్డు, 2 జతల ఫాన్సీనాజులు, 2 జతల చెవిపోగులు, 2 చేతిఉంగరములుగల ఒక శాంపిలు సెట్టును, యీ తగ్గింపు తీసివేయకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యాటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

LONDON COMMERCIAL CO., (L. 3-2/85)
Post Box No. 165, (A. P. M.) LAHORE, (INDIA).

క్షేమప్రదమై
శుభ్రమైన
పరిపూర్ణమగు బిడ్డల ఆహారము
Glaxo
గ్లాక్సో
వేడినీటితో మాత్రమే ఒక్కక్షణములో చేయవచ్చును.

ఆంధ్రదేశ వార్తలు

బందరు

మార్చి 9:—బందరులోని బ్రాడ్‌పేట టాకీహాలు ప్రొప్రైటరుగను బ్యాంకరు వినత్రి తటవర్తి నాగభోత్తరావు సాహుకారిగారు తమ కుమారుని ఉపనయనము చేసిన సందర్భమున నిన్న సాయంకాలము బృందావన టాకీహాలు ఆవరణలో ప్రత్యేకముగా నిర్మింపబడిన పందిరిలో గొప్ప అల్పాహారపు విందు చేసిరి. ఆఫీసర్లు అందరును, పుర ప్రముఖులు, వ్యాపారస్థులు విందులో పాల్గొనిరి. (స్వ. వి.)

నిడుబ్రోలు

మార్చి 9:— ఈరోజు సాయంత్రము గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ పి. అచ్యుతమీనన్ యం, ఏ. బి. సి. యస్ గారు యిచ్చటకు వచ్చి నిడుబ్రోలు కోఆపరేటివు సేల్ సొసైటీవారు రు. 100 0/- లు ఖర్చుపెట్టి నూతనముగా కట్టించిన సొసైటీ బిల్డింగును తనిఖీ చేసిరి. సొసైటీ అధ్యక్షులగు శ్రీ జి యల్ నారాయణగారు వారి వెంటవుండి గోడవున్నను అన్నిటిని చూపించిరి. అల్పాహార విందొసగబడెను. (స్వ. వి.)

కాకినాడ

మార్చి 9:—నిన్నసాయంకాలము శ్రీ జి. జగన్నాథస్వామిగారు (ఇదివరలో పి. ఆర్. కాలేజియేటు స్కూలు ప్రధానోపాధ్యాయులు) కాలేజీస్టోర్సుకు కార్యదర్శిగానుండి పనిజేసిన శ్రీ పి. నరసింహారావుగారి చిత్రపటమును పరోక్షార్థగా మెచ్చరించిరి. ఈ సందర్భమున జరిగినసభికు కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ ఎ. ఆర్. పొన్నుస్వామి అయ్యరుగారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

వెనుకొండ

మార్చి 9:— ఇటీవల జరిగిన ఈతాలూకా సుదర్శనమిటీ సమావేశమున, వైకమిటీ సభ్యులందరినుండి కీర్తిశేషులైన టబళి దేవిరపల్లి నారాయణరెడ్డిగారి స్థానమునకు శ్రీ పి. అప్పిరెడ్డి (సట్టూరు)గారు నియమింపబడినట్లు తెలుపబడెను.

స్థానికబోర్డు హైస్కూలు వార్షికోత్సవము, సారస్వతసంఘముయొక్క వార్షికోత్సవము మరియు, బీదబాలరక్షణ సంఘముయొక్క 19 వ వార్షికోత్సవము నిన్నటిదినం మైసూరు మహారాజావారి కళాశాలలో తెనుగుపండితులుగ నున్న శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారి అధ్యక్షతను అతివైభవముగా జరిగెను. పైసంఘముల కార్యదర్శులు వారిసంఘములయొక్క సాంవత్సరిక నివేదికను జదివినతరువాత ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. రాఘవేంద్రాచార్యులువారు హైస్కూలు 1940 41 సం॥పు నివేదికను చదివిరి. అధ్యక్షులు పలువిధములగు పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులొసంగిరి. (స్వ. వి.)

10 చుక్కలు గాని

2 బిళ్లలు గాని
తీసుకొనుడు.
మీరు పూర్తిగా అలసిపోయినట్లున్నచో ఫాస్ఫరైన్ మిమ్ములను తిరిగి ఉత్సాహవంతులనుగా జేయును. అది నిజముగా ఒక గొప్ప టానిక్. మీరు కోల్పోయిన బలము, సత్తువ, జీవశక్తి తిరిగి చేకూర్చుటకు శ్రేష్ఠమైనది. నెం. 7.
PHOSFERINE
ఫాస్ఫరైన్
నరముల అలసట వలన కల్గిన బాధలన్నిటిని పోగొట్టును.
ప్రొప్రైటర్లు:
ఫాస్ఫరైన్ (ఆస్టన్ & పార్సన్స్) లిమిటెడ్
బాటిళ్లు, ఇంగ్లండు.

గర్భ బహిష్టు
నివారణకు, దంపతి-కలహ, హాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అపుటకు రు. 4-4-0. రెండు శిశువులకు 6 మాసములకు రు. 1-4-0. ప్రసవము, మలబద్ధమైన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. శాంతిపుట్టుకకు తినిపించుటకు. డాక్టరిజస్టర్డు మార్కు కరపత్రమును చూడుడు. బాబులు యిత్యాదులలో వ్రాయుము.
KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaguri).
Branch:70, CORNWALLIS ST, Calcutta.

అనంతశయనంగుడి

హోసపేట, మార్చి 9:—

హంపికిపోవు మార్గమునందుండు అనంతశయనగుడి గ్రామమందలి శ్రీ అనంతశయన దేవాలయపు ప్రాకారమందు ఇండ్లను కట్టుకొని యుండువారు ఆ దేవాలయపు, ఆ దేవాలయ సౌందర్యమును కెరచుటచే ఈ విషయమై అర్కిలాజికల్ డిపార్టుమెంటువారు ప్రభుత్వమువారికి వ్రాసిరి బళ్లారిజిల్లా అసిస్టెంటు కలెక్టరుగారు ఆ స్థలమును పరిశీలించి అచ్చట ఇండ్లను కట్టుకొని యుండువారిని పిలిపించి వారినుండి స్టేటుమెంటులను రికార్డుచేయుచు పరిహారముపై ఆ స్థలమును ఖాళీచేయవలసి వచ్చునని తెలిపిరి. (జ. వి.)

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, మార్చి 11:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందంగానుండి ధరల ధోరణి నిలుకడతోనుండెను. గిల్టుఎడ్జీలు మినహా మిగిలినవి నిలలతో స్థిరంగా నుండెను. టైరుపట్టాలకు కొద్దిగిరాకీయుండెను. కాఫర్సు నిలలు బాగానుండెను. వాల్ స్ట్రీటు వ్యాపారం స్థిరంగానుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

	లండను, మార్చి 11:—	
	కడపటి ధర	నేటిధర
ఇంటి బోజరు	23-1/2	23-1/2
టాలియా	23-1/2	23-1/2
బొన్సుబార్ బంగారు పౌ.	8-8-9	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను, మార్చి 11:—	
	కడపటిధర	నేటిధర
రూపాయితపత్రములు	3½%	66/- 66/-
కాన్సోల్సు	2½%	82 7/8 83/-
కన్వర్షనులోను	3½%	106-1/8 106-1/8
యుద్ధపత్రములు	3½	105-9/16 105-9/16
ఫండింగులోన్	4%	115-3/4 116/-
విక్టరీబాండ్లు	4%	118-3/16 118-1/8
బ్యాంకు ఆఫ్ ఇంగ్లండు	4½	4½
ఈస్టరను బ్యాంకు	పౌ	4¼ 4/-
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు		49/- 48½
కేమన్ బ్యాంకు ఆఫ్ ఇండియా		21/- 20½

న్యూయార్కు డూది

	న్యూయార్కు, మార్చి 11: —	
	మంగళవారము	బుధవారము
	క్లోజింగు	క్లోజింగు
మార్చి 1942	18.44/18.44	18.44/18.44
మే	18.58/18.59	18.59/18.60
జూలై	18.69/18.69	18.69/18 69
అక్టోబరు	—	18.77/18.77
డిసంబరు	18.77/18.77	18.78/18.78
జనవరి	18.80/18.80	18.80/18.80
మధ్యరకము పోజరు	20.18	20.20

July (Highest) 18.73 at 10 02
, (Lowest) 18.63 at 12,29

న్యూయార్కు మారకం

	న్యూయార్కు, మార్చి 11:—	
	జనవరి ముగింపు	నేటిముగింపు
టి. టి.		
న్యూయార్కు	లండనుమీద	
	4.08¾	4.08¾

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మార్చి 11:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు ధరలు క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్ (క్రొత్తఏప్రిల్-మే 1942)		184-12-0
,,	జూలై-ఆగస్టు	197-12-0
ఉప్రా	(మార్చి-1942)	142-8-0
,,	,,	142-12-0
,,	మే	151-8-0
,,	,,	151-12-0
,,	(జూలై)	160-0-0
బెంగాల్	(మార్చి-1942)	129 0-0
,,	మే	135-0-0
,,	జూలై	141-0-0
బ్రోచ్ ఏప్రిల్-మే	అత్యధికధర	185 4 0
,, ,,	అత్యల్ప ధర	175 8-0

రూపాయితపత్రములు మందంగా ప్రారంభమై మరింత తగ్గెను. ధర మళ్లీ పెరిగి ముగింపు వేళకు స్థిరంగా నుండెను.

వేరుసెనగలు

చెన్నపురి, మార్చి 12:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
పెషిక్ దప్పు ఆఫీసురకం	27-0-0	27-8-0
స్థానికరకం		
వేరుసెనగమూసె (ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం		
రోటరీ	64 8-0	67-0-0
ఎక్స్ పెల్లర్		
పెంకాయమూసె కాండి పెనాంగ్ 500 పౌనులు గలది వెల	కొలాంబో	90-0-0 92-0-0
అరుపుడము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు		
ధరలు ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది		
1-వ రకం	85-0-0	86-0-0

చక్కెర ధరలు

మ్యాటీ		34-14-9
కాస్టుపు	34 4-9	34 8-9
ఉయ్యూరు		స్టాకులేదు
పామర్ కోట		34-4-9

మదరాసు రేడియో

(13-3-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మీటరులు 41-27 మీటర్లు) ఉదయం 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు 7-50 గం. ప్రస్తుత ప్రధానవిషయం. లేక గ్రామఫోను రికార్డులు 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. శ్రీ యస్. సారంగపాణిచెట్టి (గాత్రం) 8 45 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ కె. సారంగపాణి చెట్టి (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. ఏ. ఐ. ఆర్. ఆర్టిస్టు. 2-0 గం. తమిళమున వార్తలు. 2.5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. హైస్కూళ్లకై ప్రసారం. 2.40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై విద్యావిషయిక ప్రసారం (తెలుగు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ బెలకవాడి శ్రీనివాస అయ్యంగారు (గాత్రం) 5-45 గం. ఏ. ఐ. ఆర్. భజనగోష్టి. 6-0 గం. ఆంగ్లమున వార్తలు, 6-5 గం. శ్రీమతి టి. వి. కుముదిని (గాత్రం) 6-30 గం. ఈమని అచ్యుతి రామశాస్త్రి (వీణ) 7-0 గం. ప్రపంచ వార్తల విమర్శ. (తమిళం) 7-10 గం. శ్రీ బెలకవాడి శ్రీనివాసయ్యంగారు (గాత్రం) 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీమతి టి. వి. కుముదిని (గాత్రం) 8-30 గం. (తమిళనాటకం) 8-45 గం. ఏ. ఐ. ఆర్. ఆర్టిస్టు. 9-0 గం. ప్రపంచ వ్యవహారాలు. లండను వార్తలరికార్డు 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 9-55 గం. బి. బి. సి. ప్రసార క్రమణం. 10-0 గం. హిందూస్థానీసంగీతం. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(87-34 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-5 గం. కన్నడమున వార్తలు. 6-15 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) ప్రస్తుత ప్రధాన విషయం. మార్కెట్ ధరలు. 6-45 గం. నుండి 7-45 గం వరకు 2 1 మీటర్లలోవలె. 7-45 గం. జంత్రసమ్మేళనం 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. శ్రీ ఈమని అచ్యుత రామయ్యశాస్త్రిగారు (వీణ) 10-0 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయం 7 30 గం. గ్రామఫోను రికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం యస్. డి. సుబ్బులక్ష్మి రికార్డు. 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. ఫిలింపాటల రికార్డులు. 8-30 గం. శ్రీమతి యల్. అమ్ముకుట్టి అమ్మ (గాత్రం) 9-0 గం. ముగింపు

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి యల్. అమ్ముకుట్టి అమ్మ (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యాగోష్టి. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం. తంజావూరు లక్ష్మీనారాయణయ్యరు (గాత్రం) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. శ్రీ యస్. ఆర్. గోవిందస్వామిపిళ్లై (నాగస్వరం) 7-0 గం. వార్తావిశేషాలు. 7-15 గం. పురాణపఠనం 7-30 గం. ప్రకటనలు, రికార్డులు. 7-40 గం తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ యస్. ఆర్. గోవింద స్వామి పిళ్లై (నాగస్వరం) 8-30 గం. ప్రపంచవ్యవహారాలు బి. బి. సి. వార్తావళి. 8 45 గం. తంజావూరు లక్ష్మీనారాయణఅయ్యరు (గాత్రం) 9-20 గం ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. గ్రామఫోను రికార్డులు 9-55 గం. బి. బి. సి. ప్రచార క్రమణం. 10-0 గం. ముగింపు.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మార్చి 11:—

షేర్ మార్కెటులో వ్యాపారంయథాప్రకారం సామాన్యంగా నుండెను. ధరల ధోరణి మందంగా నుండెను.

బొంబాయి పంటలు

	బొంబాయి, మార్చి 11:-		
గోధుమలు	(మే)	రూ	7 9 8
అవిశెనింజలు	(మే)	రూ	9-0 9
వేరుసెనగలు	(మే)	రూ	41-11-6

(అ. ప్రె.)

మద్రాసు హైకోర్టు:

వారసత్వపుదావా

(న్యా॥ అబ్దుల్ రహ్మాన్, న్యా॥ సోమయ్య)

చెన్నపురి, మార్చి 11:—

న్యాయమూర్తులు ఈ క్రింది పరిస్థితులలో వచ్చిన ఒక అప్పీలు సందర్భమున తీర్పు నిచ్చిరి.

తిరువరకుపిళ్లై అను నాతెడు తిరుచునాపల్లి జిల్లాలోని కూడపల్లి ఎస్టేటును తన కుమారుని కుమార్తెయను స్వర్ణఅమ్మాళ్‌కు అరణమిచ్చెను. ఆమెమరణానంతరం, కుమార్డు సుబ్బరాయుడు వారసుడాయెను. సదరు ఆస్తిలో అతడు తన ఇరువురు కుమార్తెలకు చెరియొక రూ 5000 వ్రాసియిచ్చెను మిగిలినభాగము కుమారులకుండెను. సదరు సామ్మఆస్తి అంతకు తానువారసురాలనని పెద్దకుమార్తె తిరుచునాపల్లి సబ్‌కోర్టులో దావాతేగా సబ్‌జడ్జి సదరుఆస్తి పిత్రార్జితమనియు, అందువల్ల విల్లు వ్రాయుట పితండ్రికి అధికారము లేదనియూ దావాను కొట్టివేసెను. దానిపై అప్పీలు దాఖలు చేయబడెను.

న్యాయమూర్తులు అప్పీలునకు అనుమతి నిచ్చుచు ఐ. ఎల్. ఆర్. 1937 ప్రివీకౌన్సిల తీర్పు 655 ను పురస్కరించుకొనియు, జస్టిస్ పేట కేసు 25 మద్రాసును అనుసరించియు, సుబ్బరాయునికి విల్లు వ్రాయుటకు హక్కున్నదనియు, అందుమూలమున వారసత్వము చెల్లుననియు చెప్పిరి.

శ్రీ టి. ఆర్. వెంకట్రామశాస్త్రి, శ్రీ టి. ఇ. రామభద్రాచారి, అప్పెలెంటు తరపునను శ్రీ సి. పద్మనాభ అయ్యంగార్, శ్రీ ఎం. ఎస్. వెంకట్రాము అయ్యర్ రెస్పాండెంటు తరపునను వాదించిరి.

* * *

రిఫర్డు ట్రయిల్:

ఉరిశిక్ష తొలగించిరి

చెన్నపురి, మార్చి 11:—

అనంతపురంజిల్లా సెమన్నజడ్జిచే హత్యానేరమునకు చిట్టిగోళ్ల నారాయణకు ఉరిశిక్ష విధించబడిన రిఫర్డుట్రయిల్ సందర్భమున న్యాయమూర్తులు తీర్పునిచ్చిరి.

అనంతపురంజిల్లా పైకపల్లి గ్రామంలో ముద్దాయి గ్రామకక్షులను పురస్కరించుకొని పెద్ద వెంకటరెడ్డి అనునతనిని హత్య చేసెనని ప్రాసిక్యూషనువారి కథనము. ముద్దాయి దోషిగ ఎంచి సెమన్నజడ్జి ఉరిశిక్షను విధించెను.

దానిపై అప్పీలు దాఖలుచేయబడెను.

న్యాయమూర్తులు ముద్దాయి నేరము చేసెనని ఖాయపరచుచు, అతడు అవతలివానిని హత్యచేయుటకు ముందర కొన్ని గాయములను పొందియుండుటవల్ల కోపము వచ్చియుండవచ్చుననియు, ఎంతకోపము వచ్చిననుచంపవలసిన కారణము గానరాదనియు దెలుపుచూ, ఉరిశిక్షను ద్వీపాంతరవాసశిక్షగ మార్చిరి.

శ్రీ పి. చంద్రారెడ్డి అప్పెలెంటు తరపునను, పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ తరపునను వాదించిరి.

* * *

సిటీ సివిల్‌కోర్టు:

చిత్రభాను పంచాంగం తగాదా

ఇంజంక్షను ఉత్తర్వు

(గౌ॥ జె. ఎ. పింటో)

చెన్నపురి, మార్చి 11:—

ఆనందబోధిని ముద్రణాలయ అధిపతి (మద్రాసు) శ్రీ ఎం. మానుస్వామి మొదలియారును రాబోవు తమిళ సంవత్సరము "చిత్రభానుకు 'దృక్‌గణిత పంచాంగము' ను ముద్రించుటగాని, ప్రకటించుటగాని అమ్ముటగాని గూడదనుచు శ్రీ సి. జి. రాజుఅనే సి. గోవిందరాజులు దాఖలుచేసుకొన్న దరఖాస్తుపై సిటీ సివిల్‌కోర్టు ప్రిన్సిపల్ జడ్జి తాత్కాలిక ఇంజంక్షను ఉత్తర్వునిచ్చిరి.

శ్రీ మానుస్వామి మొదలియార్ సదరు పంచాంగమును గణించినవాడు గాడనియు, ఆ పంచాంగముపై సి. జి. రాజం, బి ఎ. (గణిత శాస్త్రము) అను మాటలు తీసివేయవలెననియు అట్టి పేరుతో అత డమ్ముచున్న పంచాంగములను అమ్మనీయరాదనియు, కొన్ని ఏండ్లుగ తాను దానిని గణించుచుంటిననియు, ఇప్పుడు అందు తప్పుగాని, పొరపాటుగాని ఉన్నచో తన ప్రతిష్ఠకు భంగముకలుగుననియు పిటిషనరు వాదము.

సి. జి. రాజం అను మారుపేరును తాను సూచించితిననియు ఆ పేరు తనదని పిటిషనరు గోసుటకు హక్కులేదనియు అదివరకే తాను అటుల పంచాంగము అచ్చుచేయించి ప్రకటించి అమ్మివేయుటకు పంపియుంటిననియు రెస్పాండెంటు తరపున వాదించబడెను.

సదరు దరఖాస్తుతో పాటు ఇంజంక్షను ఉత్తర్వుకొరకు దరఖాస్తును, నష్ట పరిహారము గోరుచును పిటిషనరు దరఖాస్తు దాఖలు చేసియుండెను.

తీర్పు

ప్రిన్సిపల్ జడ్జి తీర్పునిచ్చుచు 'సి. జి రాజం' అను పేరు పిటిషనరుకుగల మారుపేరనియు, అది అతని క్లుప్తనామమనియు, 'సి. జి. రాజం' అను పేరిట అతడు జ్యోతిషశాస్త్రమునుగూర్చి అనేకగ్రంథములు రచించెననియు, రెస్పాండెంటు ప్రకటించుచున్న "చిత్రభాను"వత్సర పంచాంగము పిటిషనరు పేరిట ప్రకటించబడినచో, అతడు కర్తగాకపోయినను అందలితప్పులు అతనివిగ ఎంచబడునని యు, అందువల్ల అతని ప్రతిష్ఠకు భంగము కలుగనియు తాత్కాలిక ఇంజంక్షను ఉత్తర్వు నిచ్చుటకు తగిన కారణము చూపబడెననియు తెలుపుచు మానుస్వామి మొదలియారు "చిత్రభాను" సంవత్సరపంచాంగమును దావా పరిష్కారమగువరకు అమ్మరాదనియు, మూడుతోజులలోపున, అమ్మకమునకుపంపినవి, అతని దగ్గరఉన్నవి, అమ్మనవి పంచాంగములసంఖ్యను తెలుపుచు రెస్పాండెంటు అఫిడవిట్‌ను దాఖలు చేయవలసినదిగను, దావా పరిష్కార మగువరకును అతని పంచాంగములు పంపినవా లెవ్వరును అమ్మకుండ ఏర్పాటుచేయవలెననియు ఉత్తర్వుల నిచ్చిరి.

శ్రీ టి. పి. ఎ. ఆనందాచ్చార్, శ్రీ టి. పి. ఎ. భాష్యం, పిటిషనరు తరపునను, శ్రీ టి. రాఘవాచారి రెస్పాండెంటు తరపునను వాదించిరి.

బెంగాలులో సివిలు డిఫెన్సు ఏర్పాటులు

పనిలేనివారు కలకత్తా వదలిపోవలెను

బెంగాలుకౌన్సిలులో దేశరక్షణశాఖ మంత్రి ప్రకటన

కలకత్తా, మార్చి 10:—

నేను బెంగాలు కౌన్సిలులో దేశరక్షణ మంత్రి సంతోషకుమార బానూగా రీలాగు ఒక ప్రకటన చేశారు:—

"ప్రభుత్వోద్యోగులుగా వున్నవారున్నూ యుద్ధసామగ్రుల నిర్మాణములో నియమితులుగా వున్నవారున్నూ దేశరక్షణకు సంబంధించిన పనులలో నియమించబడిన వారున్నూ కలకత్తాలోనే వుండవలెను. కలకత్తాలో వుండితీరవలెనన్న నిర్బంధం లేనివారందరూ కలకత్తానుంచి వెళ్లిపోదలచినయెడల వెళ్లిపోవచ్చును. వీరందరూ ఒక్కసారే వెళుకొలనగా వెళ్లిపోనక్కరలేదు. అటువంటి ప్రమాదస్థితి యేదీన్నీ యిప్పుడు కలకత్తాకు కలుగలేదు. అందరూ సక్రమంగాను నిదానంగాను క్రమక్రమంగాను వెళ్లవచ్చును. పైన తెలుపబడినవారందరు కలకత్తాలో వుండకతప్పదు గనుక అన్ని వ్యాపారాలు యిదివరకే జాగ్రత్తగా వున్నాయో ఆలాగు యిటుపైకూడా శాంతంగాజరుగుతూనే వుండవలెను. వీరికందరికి అన్నివిధములైన రక్షణలు పూర్తిగా యేర్పరచబడును. ప్రజలు నగరంనుంచి వెళ్లిపోవాలి అని దొరతనంవారు నిర్బంధించరు. శత్రువులవిమానాలున్నూ సైన్యములున్నూ మన దేశంలో ప్రవేశించినపుడు దేశంలోవున్న ప్రజలందరు దేశరక్షణకు ఏర్పాటులను చేసుకోకతప్పదు. సివిలు డిఫెన్సుకూడా మిలిటరీ డిఫెన్సులో ఒకభాగమే. సివిలు డిఫెన్సుకు మిలిటరీ డిఫెన్సుకుకూడా ఏర్పాటులు జరగవలెను.

మిలిటరీ డిఫెన్సు విషయములో మనకు యేవిధమైన బాధ్యతకూడా లేదు. సివిలు డిఫెన్సు విషయంలో ప్రజలు సర్వవిధములా సహాయముచేస్తూనే వుండవలెను. ఈ విషయంలో నాయకులందరు ముందునిలువబడి ప్రజలను ప్రోత్సాహపరుస్తూ వుండవలెను.

బెంగాలులో, కలకత్తా, చిటగాంగు, అసన్సోలు, నాకాహాలి, ప్రాంతాలకు యుద్ధప్రమాదం చాలా అధికంగా వున్నట్లు నిశ్చయించబడెను గనుక యీ ప్రాంతాలలో సివిలు డిఫెన్సు యేర్పాట్లు మిక్కిలి హెచ్చుగా జరుపబడును.

మిలిటరీ డిఫెన్సు నిమిత్తం కలకత్తాలో నేనలకుశాలవలసిన అన్నివస్తువులను మిక్కిలి హెచ్చుగాతయారుచేయవలెను. ఈపనులను పరిగాను నిరంతరాయముగను జరగడానికి సివిలు డిఫెన్సు యేర్పాటుకూడా చాలా అధికంగానే జరగవలెను. ఈ ఫ్యాక్టరీలన్నున్నూ వీటిలో పనిచేసేవారికిన్నీ కూడా రక్షణ లుండవలెను." (అ. ప్రె.)

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 11:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో పరిస్థితులు మందంగానుండెను. సెక్యూరిటీలలో వ్యాపారం చాలా తక్కువగా నుండెను. ధరలు మందంగా నుండినను నిలుకడతో నుండెను. ఇంపీరియలు బ్యాంకు వాటాలకు గిరాకి యుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% 1948/52	93/0,	3% బుణము	1949-52 95/-,
3% 1951/54	94/,	3% 1963-65	88-8-0
3½% వడ్డీ ప్రభుత్వపత్రములు	87/-,	3½% బుణము	1947/50 97/4,
4% 1948	101-12-0	4% బుణపత్రం	1960-70 103/0,
4½% 1955-60	107/8,	5% 1945-55	104/0,
3% 1946	97/4.		

పూనాలో సోల్జరుల అత్యాచారము

భారతఅసెంబ్లీ అడ్జరనుమెంటు తీర్మానము

ప్రశ్నోత్తరముల సమయమున వాగ్వివాదము

ఢిల్లీ, మార్చి 11:—

గవిందదేశ్ ముఖుగారు నేడు అసెంబ్లీ సభలో పూనాలో సోల్జరులు జరిపిన అత్యాచారములు గురించి చర్చింప అడ్జరనుమెంటు తీర్మాన మొకటి ప్రతిపాదింప అనుమతికోరుచు ఇట్లు చెప్పిరి:—

"పూనాలో సోల్జరులు ఈమధ్యను చాల దౌర్జన్యంగా ప్రవర్తించారు. దుకాణాలకు చాలా నష్టమును కలిగించారు. పూనా కంటోమెంటులో హుజూరు పాగా వద్ద స్త్రీలనుకూడా బాధించారు. కాఫీ హోటెల్సులో చొరబడ్డారు. వకవాచిమెనున వక బండివానిని కొట్టారు. ప్రజలలోకూడా భయము చాలా అధికమయినది. దీనివల్ల బొంబాయిలోని ప్రజలలో కూడా భయం చాలా అధికమయింది. దీనినిగురించి బొంబాయి కార్పొరేషనువారుకూడా వక తీర్మానము చేశారు. ఇది చాలా ముఖ్యమైనవిషయము గనక దీనినిగురించి చర్చించుటకు యీ సభను అడ్జర్నుచెయ్యవలెను.

అధ్యక్షుడు: ఈ విషయము మీకెప్పుడు తెలిసింది.

దేశముఖుగారు:- ఈ అల్లరులు ఫిబ్రవరినెల 28 వ తేదీని జరిగాయిగాని నాకు యీనెల 7 వ తేదీని యీసమాచారము తెలిసింది. అందుపై దేశరక్షణ కార్యదర్శి సర్ సురనాథ బెపూరు ఉపపాదనను ప్రతిఘటించుచు ఇట్లు చెప్పిరి:—

"దేశముఖుగారు తేదీలను తెలుపలేదు గనక దొరతనమువారు వివరములను తెలుసుకోవడానికి వీల్లేదు. ఈ అల్లరులు పూనాలో జరిగాయి. వీటినిగురించి బొంబాయి కార్పొరేషనువారొక తీర్మానమును చేశారు. ఇదిలా అడ్జరులకు సంబంధించిన విషయము. ఈ సోల్జరులమీద చర్య జరపడానికి పూనా పోలీసువారి కధికారము వున్నది. ఈ తీర్మానంలో విషయాలు నిర్ధారణగాలేవుగనక సభను అడ్జరన్ చేయవలసిన అవసరములేదు.

అధ్యక్షుడు "ఈతీర్మానం సక్రమంగానే వుంది. దేశంలో చాలాచోట్ల సోల్జర్లు దురాగతాలను చేస్తూవున్నారు. పూనాలో యీ దురాగతాలు చాలా అధికమయినాయి. ఈ విషయము నిజమే అయినట్టయితే సోల్జరులను సైనికాధికారులు అదుపులో వుంచడములేదని స్పష్టమవుతుంది. ఈతీర్మానమును ఉపపాదించుటకు యిష్టపడేవారు లేచి నిలవబడవలెను."

అధ్యక్షుడు యీలాగు చెప్పగానే కొందరు లేచి నిలవబడ్డారుగాని వారిసంఖ్య చాలా తక్కువగా వుండడంవల్ల అధ్యక్షుడు తీర్మానముపై చర్చ సలుప అనుమతి నియ్యలేదు. (అ. ప్రె)

సర్ హెన్రీగిడ్నీగారికి సర్ ఆంధ్రూక్లోగారికి వాగ్యుద్ధం

ఢిల్లీ, మార్చి 11:—

నేటిదినము భారతశాసనసభలో ప్రశ్నోత్తరముల సమయమున సర్ హెన్రీగిడ్నీ గారికి తీవ్రముగా ప్రశ్న నడిగారు.

"జమలపూరులో ఇ. ఐ. రైల్వే వర్కుషాపులో రాగి పనివాని దుకాణములో ఫోర్మెను పని చాలా బాధ్యతలతో కూడినది గనుక యీ గ్రేడును మళ్లీ యేర్పరుస్తారా? ఏర్పరచినయెడల తన గ్రేడులో అ దరికంటె ను యెక్కువ సర్వీసుగల ఒకనికి దీనినిస్తారా? దీనికి కమ్యూనికేషనుల సభ్యుడు సర్ ఆంధ్రూక్లోగారిలాగు జవాబుచెప్పారు.

ఈ సూచనను గురించి నాకేమీ తెలియదు. మీరు పేర్కొనిన మనుష్యుని గురించిన యే సూచనను గురించిన్నీ దొరతనం వారాలోచించడములేదు. గనక యీ ప్రశ్నను గురించి దొరతనమువారిని తెలుసుకొనుట అనవసరము.

సర్ హెన్రీగారు:- (కోపముతో) నా ప్రశ్నకు జవాబు చెప్పడము యీలాగేనా?

అధ్యక్షుడు:— మీకు సంతృప్తికరమైన రీతిగా జవాబు చెప్పలేనని వక సభ్యుని నిర్బంధించుటకు నాకధికారములేదు.

సర్ హెన్రీగారు:— ఒకప్రభుత్వసభ్యుడు నన్ను అగౌరవపరచడమును నేనుసహించను. నే నీసభలోని నీయెదుట సభ్యులలో వకడను. అధ్యక్షులైన మీరు నా గౌరవమును కాపాడవలెను. నేను నిర్ధారణగా ఒక ప్రశ్న నడిగాను ప్రభుత్వసభ్యుడు దానికి నిర్ధారణగా జవాబు చెప్పలేదు.

సర్ ఆంధ్రూగారు:—దొరతనంవారొక సూచన చేశారా? అని సర్ హెన్రీగారడిగారు. అటువంటి సూచనను దొరతనంవారు చెయ్యలేదని నేను చెప్పాను. ఇంతకుమల్ల నేను సర్ హెన్రీగారిని యేలాగు అవమానపరిచినవాడనవుతాను?

మనోజ్ఞమైన ముఖలావణ్యమును మీ రేల పొందగూడదు!

మీరు యీసూత్రమును, అనగా ప్రతిరాత్రి రెండు బైల్ బీన్సు పుచ్చుకొనవలె ననునది ఆచరించినచో—శరీరారోగ్యమువలన శరీరమునకు అందముకల్గి మీ చర్మము మనోజ్ఞముగా నుండును.

బైల్ బీన్సు రక్తములోని కల్మషములను తీసివేసి, రక్తమును వృద్ధిపరచి రక్తనాళములను పోషించి ఇతరలోపములు మొదలగువాటిని పోగొట్టును. మీరు అందమయిన శరీరము కావలెనని యున్న నేటి రాత్రి నుండియే బైల్ బీన్సు సేవించుడు.

ప్రతిదినము 1,000,000కు పైగా బైల్ బీన్సు అమ్ముబడుచున్నవి.

మందులవర్తకు లందరు బైల్ బీన్సును అమ్ముదురు.

ఖరీదు ఒక్కసీసా రూ. 1/- ఉచితమాదిరీలకు వ్రాయుడు.

పోస్టేజికి ఒకఅణా చీటి పంపవలయును.

దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:— బైల్ బీన్సు వనస్పతిపదార్థములచే తయారుచేయబడుటచే, సుఖముగా ప్రతిరాత్రియు సేవించవచ్చును. అవి క్రమమును బలపర్చి, సుఖవిరేచనమగునట్లు చేయును. ఇదేవిధముగా శరీరమునకు ఆరోగ్యమును, అందమును కల్గజేయును.

BILE BEANS

బైల్ బీన్సు మిమ్ములను ఎక్కువ అందపరచును.

ఆంధ్రదేశంలో సభలు

శ్రీ హరి నాగభూషణంగారికి సన్మానము

బందరులో సన్మానసంఘ మేర్పరుపబడుట

ఈనెల కడపటివారములో వాగ్గేయకారరత్న శ్రీ హరినాగభూషణంగారిని తగు విధమున సన్మానించుటకు బందరులో ఒక సన్మానసంఘం స్థాపింపబడినది. ఆసంఘమునకు కాళీపట్నం నరసింహమూర్తిగారు అధ్యక్షులుగను చిట్టాబాలకృష్ణశాస్త్రి రాళ్లబండి వెంకట సీతారామశాస్త్రిగార్లు కార్యదర్శులుగను ఎన్నుకోబడిరి. విరాళములను రాళ్లబండి వెంకట సీతారామశాస్త్రిగారి పేర పంపవలయునని ఈ సంఘము వారొక విజ్ఞప్తి ప్రకటించుచున్నారు.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం కార్యవర్గ అత్యవసర సమావేశం

పైఅత్యవసర సమావేశము మార్చి 14 వ తేదీన సాయంత్రం 2 గంటలకు నెల్లూరులో జమీందారైతు ఆఫీసులో జరుగును.

గన్నవరం తాలూకా యువజన మహాసభ

ద్వితీయ గన్నవరం తాలూకా యువజన మహాసభ గండిగుంటలో ది 22-3-42 ఆదివారము నాడు జరుగును. మహాసభా ప్రారంభకులు శ్రీమతి మానికొండ సూర్యావతి (కృష్ణాజిల్లా మహిళా సంఘ కార్యదర్శిని) జెండా ప్రతిష్ఠాపన ముక్కామల నాగభూషణము గారు.

యలమంచిలి స్కూలు పాతవిద్యార్థి సంఘము

యలమంచిలిబోర్డు హైస్కూలు పూర్వ విద్యార్థిసంఘ దశమ వార్షికోత్సవము 4-4-42 తేదీని శ్రీ జెట్టి అనంతరావు నాయుడుగారి అధ్యక్షతను జరుగును.

కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘం

కర్నూలు జిల్లా ఉపాధ్యాయసంఘ వార్షసంవత్సర సమావేశము యీ నెల 14 వ తేదీ కోల్సు ఉన్నత పాఠశాలలో సంధ్యాముసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడగు శ్రీయుత సి. జి. వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరుగునని యు, సదరు సమావేశమును జిల్లా విద్యాశాఖాధికారియగు జనాబుసయ్యదు అబ్దుల్ కయ్యూంగారు ప్రారంభింతురనియు ఉపాధ్యాయ సంఘ కార్యదర్శియగు కే. యన్. పశుపతిగారు తెలుపుచున్నారు.

కృష్ణాజిల్లా మహిళా మహాసభ

నాల్గవ కృష్ణాజిల్లా మహిళా మహాసభ యిదివరకు ప్రకటించినట్లుగా మార్చి 20, 21 తారీఖులలోగాక ఏప్రిల్ 4, 5 తేదీలలో బెజవాడ తాలూకా పెనమలూరుగ్రామంలో జరుపుటకు నిశ్చయింపబడినది.

ఉబ్బసము

ముఖ్యముగా వాతసంబంధమైన ఈ వ్యాధికి సాధారణదగ్గుమందు లేమాత్రము పనిచేయవని వైద్యులందరకు తెలిసినవిషయమే. మీరు మిక్కిలి కొన్నిసందర్భములలో అట్టి మందులు చాల హానిని కూడ కలిగించును.

ఈ విషయమున టస్సనాల్ సాధారణ దగ్గుమందు కాదు. ఈ నవీనశాస్త్రీయ శ్వాసకోశ పానీయమునందు చేర్చబడిన ముఖ్యౌషధము, 5000 సంవత్సరములుగా ఉబ్బసమునకు దివ్యౌషధముగా ప్రసిద్ధి జెందిన "మాహువాంగ్" అను చైనాదేశపు మూలికనుండి, రసాయనశాస్త్రశాస్త్రీయసారము దించబడిన క్షారద్రావకము. కనుక లక్షణములను బట్టి ఉబ్బసవ్యాధి నిరూపింపబడిన రోగులకు వెంటనే టస్సనాలును ఔషధముగా నిర్ణయించి వారిచే సేవింపజేసిన, మరొక చికిత్స అవసరము.

టస్సనాలు సేవించిన వెంటనే ఉబ్బసపు తీవ్రతను ఉపశమింపజేయుటేగాక, దానిని నిదుపక సేవించిన, దేహానాడులపై అతిశయముగా పని జేసి వ్యాధికారణముతోబాటు లక్ష

ఆస్ట్రేలియా రక్షణకు బ్రిటను అమెరికాల సన్నాహం

గొప్పవ్యూహమును సిద్ధపరచుచున్నవి

న్యూగినీలో శత్రునావలకు నష్టము

గార్డన్ బెన్నెటుగారి క్రొత్తకార్యభారము

జపాను యుద్ధపద్ధతులను ప్రతిక్రియలను ఆస్ట్రేలియను సైనికులకు నేర్పుట

కాన్బరా, మార్చి 11:—

ఆస్ట్రేలియా రక్షణకు బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు గొప్పవ్యూహము పన్నుచున్నట్లు ఆస్ట్రేలియాలోను అమెరికా సంయుక్తరాష్ట్రములలోను గూడ తెలియుచున్నది.

"ఆస్ట్రేలియాలో దూరదూరమున అనేకప్రదేశములలో శత్రువు నేలను దింపవచ్చును. ఆ ప్రదేశము లన్నిటిలోను పోరి విజయము చూరగొనగలము" అని ఆస్ట్రేలియను ప్రముఖులు తెలిపిరి.

న్యూగినీలో శత్రునౌకానష్టము

కాన్బరా, మార్చి 11:—

ఆస్ట్రేలియను సైనికప్రకటన:—

"న్యూగినీలో శత్రుసేనలు దిగిన మూడు స్థలములలో ఒకటను సలామువా వద్దనున్న శత్రునావలపై ఆస్ట్రేలియను అమెరికను విమానములు దాడిసలిపెను. తత్ఫలితంగా 4 శత్రునావలు మండిపోయినవి. వీటిలో ఒకటి సైనికులను కొనివచ్చిన 8 వేలటన్నుల పెద్దనావ. మరి రెండు నావలు మడిగిపోయెను. ఒకటి బ్రద్దలై ఒడ్డుకు కొట్టుకొనివచ్చినది. ఒక యుద్ధనావకు 6 బాంబులు సూటిగా తగిలెను. ఈ యుద్ధనావ క్రూయిజరుగాని డిస్ట్రాయిరుగాని యైయుండును. దాడి సాగించిన విమానములలో ఎనిమిది అమెరికను బాంబరు విమానములు. అవిగాని ఆస్ట్రేలియను విమానములుగాని ఒక్కటియైనను నష్టము కాలేదు."

"ఆస్ట్రేలియను వైమానికులు ఇచ్చట 400 అడుగుల ఏత్తునకు ండి బాంబులు మరఫింగులు ప్రయోగించిరి. యుద్ధనౌకలపై బ్రిటిషు విమానములు సలుపుచున్న ఘోరమగుదాడులతో ఈదాడిని పోల్చవచ్చుననియు ఆస్ట్రేలియను ప్రముఖపత్రికయగు సిడ్నీమార్నింగ్ యొక్క విలేఖరి మోస్లీనుండి వ్రాసెను. శత్రు విమానము డ్డనురాగా వాటిని ఆస్ట్రేలియను వైమానికులు తరుమగొట్టినట్లు ఇరువు తెలుపుచున్నాడు.

ఆస్ట్రేలియను సైనికమంత్రి ప్రకటన

ఆస్ట్రేలియను సైనిక మంత్రియగు ఫోర్డు గారు చెప్పిరి:—

"డార్విన్లో చేసిన సేవకుగాను విక్టోరియా క్రాసుచే బహూకరింపబడిన ఇద్దరు అంగ్లేయులు కొంతమంది ఆస్ట్రేలియను సైనికులు, శత్రుసేవల వెనుకకుచేరి చాటుమాటున యుద్ధముచేయు పద్ధతులను నేర్పుచున్నారు.

పరిస్థితులు విషమముగానేయున్నవిగాని మలయా జావాలలో శత్రువుయొగ్గియనుమునకున్న అవకాశములు ఆస్ట్రేలియాలో లేవు.

గార్డన్ జనరల్ బెన్నెటుగారి క్రొత్త ఉద్యోగం

మలయా, సింగపూరులలో ఆస్ట్రేలియను సేవలకు సర్వసేనానిగా నుండిన గార్డన్ బెన్నెట్ గారికి ఆస్ట్రేలియాలో ఇప్పుడు కొత్తపదవి యొసగబడినది. మలయా సింగపూరులలో శత్రువు అవలంబించిన యుద్ధపద్ధతులను ఆస్ట్రేలియను సైనికులకు బోధించి అందుకు ప్రతిక్రియలను ఎరగించుట, వీరి క్రొత్తపదవిలో నిర్వహించవలసినపని. ఆస్ట్రేలియాలో సైనికశిక్షణ యొసగు కేంద్రములన్నిటికిపోయి సైనికయమును గురించి ఉపన్యసింతురు.

ఈ పని ముగిసినతర్వాత బెన్నెటుగారికి మరొక గొప్ప సైనికాధికారపదవి యొసగెదరు.

బెన్నెటుగారు శత్రువుయొక్క యుద్ధతంత్రమును గురించి చాలా ముఖ్యమైన విషయములను తెలిపిరి. మిత్రమండలి అట్టి యుద్ధతంత్రమును ఎదుర్కొనుటకుగాను ఏమిచేయవలెనో తగిన సూచనలు చేసిరి. వారి సలహాలు మూల్యములు. మిత్రమండలి విజయమునకు కీపలహాలు తోడ్పడును.

జపానుతో రాజీ అసంభవం

జపానుతో సంధిచేసికొనుట లాభకరమని తలచిన ఆస్ట్రేలియనులు హాంకాంగులో జపాను వారు బ్రిటిషు సైనికాధికారులను పరచిన పొట్లను చూచి తమ అభిప్రాయము మార్చుకొనిరి. వారికి జ్ఞానోదయము కలిగెను. క్రూరకృత్యములకు జంకని జపానుతో ఒడబాటు అసంభవము. ఆస్ట్రేలియాలో శత్రుసేనలు దిగినచో వెంటనే తరిమివేయుటకు ఆస్ట్రేలియాలో ప్రతివాడును కృతనిశ్చయుడు కావలెను."

జయించిన దేశములలో జపాను ఏర్పరుపడలచునూతన వ్యవస్థ ఇట్టి క్రూరకృత్యములతో కూడు కొనియుండును గనుక ఆ నూతన వ్యవస్థనుండి తప్పించుకొనుటకు ఆస్ట్రేలియా గట్టిప్రయత్నము చేయుచున్నదని ఆస్ట్రేలియా మాజీ ప్రధానియగు హ్యూగ్స్ గారు చెప్పిరి.

సైనికులకు శిక్షణ

ఆస్ట్రేలియా ప్రధానసైనికాధికారియగు స్టర్డీ గారు సైనికులను ప్రబోధించుచు ఇట్లు చెప్పిరి:—

"మన సైనికులకు శరీరపాటవము, ఆయుధములనుపయోగించుసామర్థ్యము, రాత్రిలాట యుద్ధముచేయుశక్తి అవసరము. ప్రస్తుతము శత్రువు ఆస్ట్రేలియాపై దండయాత్ర ప్రారంభించుచున్నాడు. ఆస్ట్రేలియనులే శత్రువు ఆక్రమించిన ప్రదేశములపై దండయాత్ర ప్రారంభించిన భాగుండెడిది. కాని ప్రస్తుతము అట్లుజరుగలేదు. కనుక ఆస్ట్రేలియను సయినికులు తమ దేశమును రక్షించుకొనుస్వరక్షణ ప్రయత్నములలోనే యుండవలసి వచ్చుచున్నది. కేవల స్వరక్షణ ప్రయత్నములతోపాటు, శత్రు ప్రదేశములకు పోయి దాడులుసలుపు సంసిద్ధతను అలవరచుకొనుట గూడ అవసరము."

బక్కింగుహాం కర్ణాటిక్ మిల్లు సమ్మె గలభా

పోలీసుకాల్పులు 8 మంది మరణం

21 మందికి పెద్దగాయములు

100 మందికి చిన్న గాయములు

మదరాసు, మార్చి 12:—

నిన్నటి మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6 గం॥వరకును బకింగుహాం కర్ణాటిక్ మిల్లునందు కార్మికుల సమ్మెఘటితంగా జరిగిన పోలీసుకాల్పుల గురించి మదరాసు ప్రభుత్వంవారి సాయంత్రం ఒక ప్రకటన గావించిరి.

అందలి సారాంశ మిట్లుండ వివరింపబడెను: ఈమధ్య బక్కింగుహాము కర్ణాటికుమిల్లు కార్మికులు రెండు రోజులు సమ్మెచేసిరి. మిల్లు యజమానులు ఆ సమ్మెగోజులకు తూలియిచ్చుమనిరి. అందుకు కార్మికులు గీకరింపలేదు. అందుచే ఫిబ్రవరి 19, 21 తేదీలనుండి ఈనెల 11 తేదీవరకు మిల్లు మూసివేయబడెను. 11 తేదిన కార్మికులచే మరతుగా పనిలో ప్రవేశించెదమని అందుచే నిన్న మిల్లు మధ్యాహ్నం 12 గం॥ 30 నిలకు మిల్లులోనికి వచ్చిరిగాని పనిచేయలేదు.

అపుడు కొంతగలభా జరిగినది. పోలీసువారు వచ్చి కార్మికులను లాఠీచార్జీచేసిరి. కాని గలభా తగ్గలేదు. యెక్కువైనది. పిమ్మట సాయంత్రం 6 గం॥వరకును, కొన్ని మారులు పోలీసువారు తుపాకులు బారుచేయవలసి వచ్చెను.

ఇంతవరకు తెలిసిన వివరముల ప్రకారం తుపాకిగుండ్లవలన 8 మంది మరణించిరి. ఎక్కువగాయములు తగిలి ఆస్పత్రిలో చికిత్స నొందుచున్నవారిలో పోలీసువారు 3 రు, ఇతరులు 17 గురు. ఈ 17 లో ఒకరు స్త్రీ. వీరిలో 13 మందికి తుపాకిగుండ్లు దెబ్బలు గలవు.

వీరుగాక మరి 100 మందికి కొలదిగ దెబ్బలు తగిలెను. వారిలో సగము భాగము పోలీసువారు పైకుబిగేడువారు.

మిల్లు ప్రాంతమున పోలీసుగస్తీ తిరుగుచున్నది. అచట కార్మికసభలు జరుగరాదని నిషేధింపబడెను.

పైగలభాలో కార్మికులు పోలీసులారీలను, మోటారుకారును, మిల్లు ఆస్తులను తగులపెట్టుటకు ప్రయత్నించిరి.

రెండు జర్మను కంపెనీల నాశనము

స్టారయారస్సాలో చుట్టివేయబడినవారిగతి

ఉగ్రమైన జర్మనుదాడులు తిరుగగొట్టబడెను

రష్యనులు నెపోలియనురస్తా చేరిరా?

మాస్కో, మార్చి 11:—

చుట్టివేయబడిన జర్మను 16 వ సేనకు చెందిన రెండుకంపెనీలు గత కొద్దిదినములలో రూపుమాపబడినవని వాయవ్యరంగము నుండి తంతివచ్చినది.

ఉగ్రమైన జర్మనుదాడులు భగ్నమైనవి

మధ్యరంగమునందు జర్మనులు ఉగ్రముగా జరుపుదాడులను ఎదిరించి తిరుగగొట్టుచున్నది. జర్మనులకు అమితంగా సైన్యం, ఆయుధములు నష్టమగుచున్నవి. అని మాస్కో రేడియో ఇవాళ రాత్రి యుద్ధక్షేత్రమునుండి వచ్చినవార్తను ప్రసారించినది.

అధికారప్రకటనలు

సోవియటు సేనలు మార్చి 10 రాత్రి కూడ జర్మను సేనలపై పోటుచర్యలు సాగించుచున్నవి. ఆనుబంధప్రకటన యిట్లు తెలిపినది: లెనిన్ గ్రాడు రంగమున ఒక ప్రాంతమున రష్యను దళ మొకటిరెండు దినముల యుద్ధంలో 12 దుర్గమస్థానములను, 27 మట్టికర్ర దుర్గములను, గూండ్లను, ఒక పెద్దమందుగుండు కొఠారిని నాశనం చేసినది. జర్మనులు 1600 మంది అధికార్లు సైనికులు హతులైరి. తమకంపెనీలు చాలా తరిగిపోయి కొద్దిమందిమాత్రమే మిగిలినన్నీ, కొత్తగావచ్చిన సైనికులు 45 ఏండ్ల వారు, యుద్ధానికి పనికిరారనిన్నీ కొంతమంది జర్మన్ ఖైదీలు ఒప్పుకొనిరి.

సోవియటు రాత్రిప్రకటన యిట్లు తెలిపినది:—మార్చి 11న మా సేనలు పోటుయుద్ధములు సాగించినవి. శత్రుసేనలకు అమితజనవస్తునష్టం కలుగుచున్నది. మార్చి 9వ ముందు తెలిపినట్లు 30 విమానములుగాక 88 జర్మను విమానములు నాశనమొనర్పబడినవి. అందులో 39 బాంబర్లు, 52 రవాణావిమానములు. మార్చి 10న 19 జర్మన్ విమానములు నాశనమొనర్పబడినవి. మాకు 5 విమానములు నష్టమైనవి.

జర్మను ప్రకటనలు

బర్లిను, మార్చి 11:—

టాగన్‌రోగు, స్టాలినో తూర్పురంగమున, డాన్‌టెట్జు ప్రాంతమున మంగళవారంనాటి మర్యాదుదాడులు పూర్వంవలె పెద్దయెత్తున జరుగలేదు. అన్ని సోవియటు దాడులను కొప్పరకుండపోగొట్టుటమునందు భగ్నమొనర్పబడినవి. కొన్నిచోట్ల ఇంకా పోరాటంజరుగుచున్నది- అని జర్మను సైనికమండు వారి వార్తను జర్మను వార్తాసంఘము ప్రకటించినది. బుధవారంనాటి జర్మను అధికారప్రకటన యిట్లు తెలిపినది:—

తూర్పురంగ దక్షిణప్రాంతమున శత్రువు జపాన బాహుళ్యమైనదాడులు తిరుగగొట్టబడెను. శత్రువుకు అమితంగా నష్టం జననష్టం కలిగించబడెను. మధ్య ఉత్తరరంగములందు అక్కడక్కడ సోవియటు సేనలు జరిపిన దాడులు విఫలమైనవి. ఎడతెగని రక్షణయుద్ధమునందు 76 వ కాల్బల డివిజను ప్రఖ్యాతి కడించినది.

రష్యనులు నెపోలియనురస్తా చేరిరా?

లండను, మార్చి 11.—

రష్యాయుద్ధక్రమం గురించి అవలీస్టు ఇట్లు వ్యాఖ్యచేయుచున్నాడు:—

రష్యను అధికారప్రకటనలో నుల్లీ ఏమీ భోగట్టాసరిగా లేకున్నను, అనధికారస్థానములనుండి వచ్చిన వార్తలబట్టి స్మాలెంస్కు తూర్పున ఒకచోట మానికొనెనెంచిన దక్షిణసైన్యముయొక్క కత్తెరవ్యూహము వ్యాజమా—స్మాలెంస్కు మధ్యన నున్న పాతనెపోలియను రస్తా అనేదానికి చేరినదని తెలియుచున్నది. ఈ ప్రాంతంలో రష్యను పురోగమనం గురించి కడపట తెలిసిన అధికారవార్త రెండువారాల క్రిందట డొరగబుజ్ పట్టుకొన్నట్లు చెప్పినది. ఈ ప్రదేశము నెపోలియనురస్తాకు దక్షిణమున 17 మైళ్లలో నున్నది. అందువల్ల రష్యనుసేన అరస్తాచేరినవార్త నిజం కావచ్చును. 17 మైళ్ళదూరము. ఈ నది శీతకాలంలో ఇతచలిలో చాలా దూరమనే చెప్పవలెను. కాని పోవియటుసేన ఆ శీతల పరిస్థితులలో పోరాటానికి అలవాటుపడి ఆఖరుకు జర్మనులు కూడ వారి శక్తి అమానుషమని యిష్టంలేకనే మెచ్చుకొనునట్లు యుద్ధం చేయుచున్నారు. ఈ నెపోలియను రస్తా రష్యనులు చేరినట్లయితే, కత్తెరయొక్క రెండు బాహువులు 30 మైళ్లదూరమునున్నట్లనును. జర్మనులు రేజేవు, ఓరెలు, వ్యాజమాలో పారిపోగా మార్గానికి చిక్కు కలిగినట్లనును. 45 మైళ్ళలోతుగల జర్మన్ శ్రేణిని కొద్దిగా సర్దుకొన్నట్లు జర్మను అధికార ప్రకటనలో ఒప్పుకొనుటబట్టి, గొప్పజర్మను ఉపసంహరణ జరగవచ్చునని ఊహించవచ్చును. జర్మనులు చాలామంది సైన్యం నిడిచి పారిపోతున్నారు. జర్మను ఖైదీలస్థితి దీనంగానున్నది. 16 వ జర్మనుసేనకు తిండి లేదట కాని వారిని చివరవరకు నిలబడ నాజ్ఞాపించారట. కాని రష్యనులు కనికరంలేని వారు. చిక్కుకొన్న జర్మను డివిజనుల బలము ఉడిగిపోగలదు.

బేసీ ఖైపు జపాను సేనల గమనము

డెల్టాలో సివిలు పరిపాలన తీసివేయబడినది

మోల్మీనుపై బ్రిటిషువిమానదాడి

న్యూఢిల్లీ, మార్చి 11:—

రంగూనుకు 90 మైళ్లు పడమటనున్న బేసీన్‌కు జపానీయులు ఇప్పుడు నడుచుచున్నట్లున్నది. మాండలేపు, బర్మారస్తాకు నేరుగా రైల్వు, రస్తామార్గం కలిగి, మిత్రమండలి వారి అధీనంలో ఇంకాఉన్న బర్మారేవు ఒక్క బేసీన్ మాత్రమే.

సివిలుపరిపాలనను తొలగించుట

నేటి సైన్యప్రధానస్థాన ప్రకటన ఇట్లు తెలిపినది:—

నిన్నటినుండి మధ్యరంగయుద్ధం సరించి క్రొత్తవార్తలేమీ రాలేదు. నిన్నరాత్రి ప్రకటనలో తెలిపినట్లుగా, జపానుసేనలు డెల్టా ప్రాంతమున దిగుటవల్ల డెల్టాలో సివిలు పరిపాలన ఉపసంహరించబడినది. జపానీయులు దిగుటకుముందే ఈ ఉపసంహరణ జరిగినది."

విమానచర్యలు

మధ్య బర్మాలో ఒకపట్టణంపై శత్రువిమానదాడి జరిగింది. మరెక్కడ జరగలేదు. వేరే ముఖ్యమైన సంగతి ఏమీలేదు. అని సివిలు డిఫెన్సు శాఖవారు తెలిపిరి. బ్రిటిషు విమానదళం వారి బర్మా ప్రధాన స్థానమునుండి చెలువడిన ప్రకటనలో సోమవారంరాత్రి బ్రిటిషు బాంబర్లు మోల్మీనుపై దాడిజరిపినవి. నూనెటాంకులపైన నేలమీద విమానములపైన బాంబులుపడినవని అని తెలుపబడెను.

రంగూనుఖాళీ తప్పనిసరియైపోయెను

మాండలే, మార్చి 11:—

బర్మాలోని బ్రిటిషు సేనలతోనున్న ఆస్పోసియేటెడు ప్రెస్సువిలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

రంగూనును ఖాళీచేయవలసి వచ్చునని చిరకాలంగా భయపడుచున్న సంగతే. ఆ నగరంవెనుక సముద్రమున్నూ, ఉత్తర బర్మాకు రెండుమార్గాలే ఉన్నవి. అందువల్ల దానిని రక్షించుట చాలా కష్టమయ్యేది. మట్టిదికి నిలబడగల మెట్టదుర్గాలు రంగూనులో లేవు. దానిని రెండవ టాబ్రూకువలె నిలబెట్టుకొనుట గురించి అనుకొనుటకూడ అసాధ్యమైంది. ముఖ్యవస్తువాశన మొనర్చిన మీదట ఉపసంహరించుట ఒక్కటే మార్గం గానుండెను.

సైన్యాధికార ప్రకటన తెలిపినట్లుగ పెగూలోని బ్రిటిషుసేనలలో ఒక భాగము తాత్కాలికంగా ఒంటరై పోవుటవల్లను, రంగూను నది పడమటి తీరమున జపానీయులు దిగుటవల్లను ఉపసంహరణ మరింత త్వరగా జరిగినది. కడపటివార్తలబట్టి, బ్రిటిషువారు ఉపసంహరించునప్పుడు రంగూను ఉత్తరమున 23 మైళ్ళలో హ్యాంబీవద్ద రంగూను—ప్రోమురస్తాను జపానీయులు ఛేదించ గలిగిరని తెలిసినది. బ్రిటిషు టాంకులు కాల్బలమువారిపై దాడికి పంపబడికి. మొదట దాడి జపానీయులను తొలగించలేక పోయెను. రెండవ దారణయుద్ధం తర్వాత జయప్రదమైనది. ఉభయపక్షములకు అమిత జననష్టం కలిగెను. రస్తా నడ్డగించుటకు జపానీయ ఫైటర్లు డైవు బాంబర్లు సేనలకు బాగా తోడ్పడినవి. అంతను అత్యంత ఆకస్మికంగా వచ్చినది. మళ్లి పాతకథే జరిగింది. జపానీయ గస్తీదళములు నుండు చొరబడి పెద్దసేనకు దారిచేయుడు, బ్రిటిషు శ్రేణులవెనక పనిచేయుడు, యుద్ధక్షేత్రమునకు పైగా జపాను విమానములు అధికంగా నుండడం ఇదేకథ. పైగా జపానీయులకు ఉన్నవని అనుకొన్నదానికంటె ఎక్కువ లారీలుండినవి. వారు వెనుకను పట్టుకొనుటకు ప్రయత్నమే చేయక, పక్కదారినిబట్టి, రంగూనుకు పెద్దరస్తాలో అతి వడిగా నడిచిరి. కొండలు అడవులను కాటి 70 పైళ్లుపడిని చిన్న జపానీయజట్లు తరవాతకి చేరి, బ్రిటిషుబలములు వారిని తుడిచిపెట్టేటంతవరకు దారినిపోవువారిపై తుపాకులు పేల్చుచుండినందున రంగూను ప్రోము రస్తాకూడా భద్రంలేనిదైనది. రంగూను నష్టమైనదనుటే, ఎంత నాశనముచేసినా, జపానువారు రేవును, విమానాశ్రయములను ఉపయోగించుకొనగలరుగదు రన్నమాట.

రెండోఘట్టం యుద్ధానికి ఉభయపక్షములబలము సమకూర్చుకొనుచుండును. కాబట్టి ఇప్పుడు కొద్ది విరామముండవచ్చును.

డచ్ ఈస్టిండీసు

జావాలో ఇంకను యుద్ధము

వాన్‌మూక్‌గారి ప్రకటన

జావా యుద్ధమువల్ల ఆస్ట్రేలియా నేర్చుకొనవలసిన పాఠములు

శత్రు సప్లయిమార్గముల నటకాయించవలెను

మెల్బోర్న్, మార్చి 11:—

డచ్ ఈస్టిండీసు గవర్నరుజనరలగు వాన్ మూక్ గారు ఆస్ట్రేలియాలో మెల్బోర్న్ నుండి కాన్బరా పోయిరి. అనంతరము వీరు ఆస్ట్రేలియానుండి అమెరికాకుపోయి అచ్చటినుండి బ్రిటనుకు పోదురు. బ్రిటనులోనున్న డచ్ ప్రభుత్వాధికారులను కలసికొందురు.

వాన్ మూక్ గారిక్రింది సంగతులు తెలియజేసిరి:—

"బందాంగులో పౌరజనమును రక్షించుకొనుటకై బందాంగు, పట్టణమును జపాను వశమొనరించితిమి. బందాంగు తూర్పునను పడమరను జావాలో యుద్ధము జరుగుచునే యున్నది. జావా తూర్పుభాగములో యుద్ధము ఆగిపోలేదు.

సుమత్రాదీవిలో అధికభాగము ఇంకను డచ్‌వారి చేతులలోనేయున్నది.

కాబట్టి డచ్ ఈస్టిండీసు దీవులు యావత్తు జపానువారివశమైనవని తలచుట పొరపాటు. కాని డచ్‌వా రచ్చట యెక్కువకాలము పోరు సాగింపగలరని చెప్పుటకు వీలులేదు.

జపానువారు జావాలో మేము అనుకొన్నదానికన్న చాలా యెక్కువసేనలను తీసికొని వచ్చిరి. 140 నావలను ఈ సైనికులను మోసికొనివచ్చుటకు ఉపయోగించిరి. సుమారు 1½ లక్షలసేన ఈ నావలపై వచ్చియుండును.

జావాకు చేకూరిన సహాయము

చాలా కొద్ది

బ్రిటను అమెరికాలు చాలా కొద్ది మంది సైనికులను మాత్రమే జావాకు పంపెను. సింగపూరు పతనమునకు ముందు సింగపూరుచేరు కొనజాలని అమెరికను సైనికులు మా సహాయార్థము జావాకు వచ్చిరి గాని వారికి ఆయుధములు లేవు. వారిలో చాలా మందిని జావా నుండి బయటకు తీసికొనివచ్చితిమి. ఫిలిప్పయిన్సులో మనిలాలో నుండిన అమెరికను యుద్ధనావలు జావాకుచ్చెను. కొలది బ్రిటిషు యుద్ధనావలు కూడా వచ్చెను. కొలదిబ్రిటిషు అమెరికను విమానములు జావాచేరెను. ఆ తర్వాత ఒక్క విమానమైనను రాలేదు. వచ్చిన, బ్రిటిషు అమెరికను యుద్ధనావలు విమానములు మాత్రము బాగా పోరినవని చెప్పక తప్పదు.

డచ్ విమానదళము

ముందే నాశనమయ్యెను

డచ్ విమానదళము నౌకాదళము మలయా యుద్ధములోను మకాసారు సముద్రయుద్ధములోను నాశనమయ్యెను. కనుక జావారణకుకు ఆక్కరకురాలేదు. కొనుటకుగాను మేము అడిగినన్ని విమానములు అమెరికానుండి రాలేదు.

ఆస్ట్రేలియా నేర్చుకొనవలసిన పాఠములు

జపానువారు ఆస్ట్రేలియా ఉత్తర పశ్చిమ భాగములపై ఉగ్రముగా దండయాత్రప్రారంభింపవచ్చును. ఆస్ట్రేలియా ఈ క్రింది సంగతులను గమనించుట అవసరము.

సప్లయిమార్గము లరికట్టవలెను

"జపానువారికి సైనికులు కావలసినంత మంది యున్నారు. ఒక దండును చంపిన ఇంకొకదండు బయలుదేరును. కనుక శత్రు సైనిక సంహరణము ముఖ్యప్రయోజనముగా పెట్టుకొనక శత్రువు ఒక చోటినుండి ఒక చోటికి సప్లయిను పంపుమార్గములను అరికట్టు ప్రయత్నములలో నుండుట ఉత్తమము. ఈ ప్రయత్నమువల్లనే విజయము సాధ్యమగును.

మంచిశిక్షణ లేనివారిని పంపగూడదు

మంచి శిక్షణ లేనివారిని యుద్ధరంగములకు పంపరాదు. అట్లుపంపిన వారనవసరముగా మరణించుటయే గాక వారిదగ్గరనున్న ఆయుధసామగ్రి కూడ నష్టమగును. అశిక్షితులను సంగ్రామరంగమునకు త్రోలిన ఎట్టినష్టము కలుగునో నేను ప్రత్యక్షముగా చూచితిని. ఇట్టివారు విమానదాడులకు ధైర్యము కోల్పోయి భయకంపితులగుదురు.

ఏకనాయకత్వము

వివిధరంగములలో యుద్ధముచేయు సేనానులందరు ఒకనిమాట ప్రకారం యుద్ధము సాగించునట్లు చూడవలెను. ఇది చాలా ముఖ్యము. ఆస్ట్రేలియాలో ఇతర రంగములలో ఏమి జరుగుచున్నదో తెలియక తన యుద్ధరంగములో పరిస్థితులను పట్టి ఒక్కొక్కసేనాని తనకుతోచినరీతిని ప్రవర్తించుట ముప్పు. సర్వమును ఎరిగి సేనానులకు తత్తరపు లిచ్చు సమర్థుడొకడుండవలెను.

యుద్ధమంత్రివర్గనిర్ణయం ఏవిధముగనుండును?

గవర్నరులతో రాజకీయనాయకులతో రాజప్రతినిధి సంప్రదించును

(మా ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, మార్చి 12:—

ఢిల్లీనుండి మా ప్రత్యేక విలేఖరి ఈ క్రిందితంతివార్త పంపుచున్నాడు:—

ఢిల్లీ, మార్చి 11:—

నేటి సాయంకాలంపై ప్రాయి తన కార్యవర్గమును సమావేశపరచి సంప్రదించుచున్నాడు. బ్రిటిష్ ప్రధానియైన చర్చిలుగారు భారతదేశ సమస్యపరిష్కారమునకై చేసినసూచనలు ఆ సమావేశంలో తెలియజేయబడును.

బ్రిటిష్ పార్లమెంటుసభలో చర్చిలుగారి సూచనలు ఎప్పుడు ప్రకటింపబడునో నిశ్చయంగా తెలియుటలేదు. ఈ వారంలో శుక్రవారంనాడే ప్రకటింపబడునో లేక వచ్చేవారంలో సంగళవారంనాడే ప్రకటింపబడునో తెలియదు.

ఈలోపుగా వైస్రాయియున్నూ ఆయా రాష్ట్రముల గవర్నరులన్నూ సంప్రతింపులు సాగించుచున్నారు. బొంబాయి గవర్నరు ఇటీవలనే ఢిల్లీకి వచ్చియున్నాడు

అసెంబ్లీ సభ్యులవైఖరి

ఢిల్లీ అసెంబ్లీ సభలోని వారు చర్చిలుగారు సూచించిన క్రొత్త ఏర్పాట్ల విషయంలో ఎక్కువ ఉత్సాహపూరితులుగా మాటలాడుకొనుట లేదు.

బహుశః చర్చిలుగారు చేసెడి క్రొత్త ప్రకటనలో పదజాలము చాలా పొందికగా కూర్చబడి జిన్నాగారిని సమాధానపరచుటకు తగినట్లుగా నుండవచ్చును. ప్రస్తుతం అమలులో నున్న ఇండియా రాజ్యాంగనిబంధనకు అనుకూలంగానే, వైస్రాయియొక్క కార్యనిర్వాహక వర్గంలోని వారందరిని భారతీయులుగానే నియమించుటకు నిశ్చయింపబడవచ్చును. చర్చిలుగారు చేయబోవు ప్రకటనలో ఇదే ముఖ్యవిషయం.

నాయకులతో రాజప్రతినిధి సంప్రదించును

చర్చిలుగారు సూచించిన పద్ధతికి కాంగ్రెసు నాయకులను ముస్లింలీగు నాయకులను అంగీకరించెదరో లేదో తెలిసికొనుటకు కాంగ్రెసు నాయకులతోను ముస్లింలీగు నాయకులతోను వైస్రాయి మాట్లాడి సంప్రదించుటకు కొంతకాలవ్యవధి కూడా యివ్వబడునని చర్చిలుగారి ప్రకటనలో చెప్పగలరు. ఆయా పక్షనాయకులను వైస్రాయి ఒక్కసారిగా సమావేశపరచి సంప్రదించునో లేక విడివిడిగా ఆయా నాయకులను కలిసికొని మాట్లాడునో తెలియదు. కాని, త్వరలోనే కాంగ్రెసు వర్కింగు కమిటీయున్ను ముస్లింలీగు వర్కింగుకమిటీయున్ను సమావేశమై ఏ విధంగా తీర్మానములు చేయునో దానినిబట్టి ఆయా నాయకులతో వైస్రాయి ఏరీతిగా సంప్రదించగలడో నిర్ధారణయగును.

అభిప్రాయములు

మౌలానా అజదుగారు

కలకత్తా, మార్చి 11:—

మౌలానా అజదుగారు రీలాగు చెప్పారు:—

"సర్ స్టాఫర్డుక్రిప్సుగారు వచ్చక ఇండియా వచ్చినప్పుడు కలకత్తాలో నాతో మాట్లాడారు. వారిప్పుడు మళ్లీ ఇండియాకు వస్తున్నారు గనక నేను మనఃపూర్వకంగా వారికి స్వాగతమిస్తాను."

జవహరలాలుగారు

జవహరలాలుగారు రీలాగు చెప్పారు:—

"నేనిప్పుడేమీ చెప్పదలచుకోలేదు. చెప్పవలసిన సమయము వచ్చినప్పుడు నేను చెబుతాను."

జపాను వైమానికుల సామర్థ్యము

జపాను విమానములు బ్రిటిషు హరికేను విమానములకన్న తక్కువ రకమేగాని విర్రలేస్ బ్రూస్టరు రకములకన్న చాలా మంచివి. జపానువిమాన చోదకులు ప్రావీణ్యము కలవారు.

బ్రిటను అమెరికా లింతవరకుసహాయము చేయనందుకు విచారింపక ఆస్ట్రేలియా ప్రస్తుత కర్తవ్యమును చూచుకొనవలెను మన మెవ్వరమనుకూడ జపానుకు ఇత బలమున్నదని మొదట ఊహింపజాలక పోతిమి.

రష్యా సహాయము చేయజాలదు

రష్యా జపానుతో యుద్ధము పెట్టుకొనిన, ఆస్ట్రేలియాకు గొప్పసహాయము చేకూరును. కాని జర్మనీతో పోరుచున్న రష్యా జపానుతో కూడ పోరునని ఆశించుటకు వీలులేదు

కనుక ఆస్ట్రేలియా విషమపరిస్థితుల నెదుర్కొనుటకు సిద్ధముగానుండవలెను.

జావా నుండి చాలామంది సివిలియనులు వైమానికులు తప్పించుకొనిరి. వారికి శిక్షణ యొసగిన యుద్ధమునకక్కరకువస్తున్నారు. ఆస్ట్రేలియాలో శిక్షణావకాశములు ఆస్ట్రేలియనులకే పరిపోవుచున్నవి. గనుక వీరిని శిక్షణకుగాను ఇతరదేశములకు పంపవలచుచున్నాను."

సి. రాజగోపాలాచారిగారు

రాజగోపాలాచారిగారీలాగు చెప్పారు:—

"ఇండియాలో యేర్పడిన గొప్పవిషమ స్థితిని యిప్పటికైనా బ్రిటను దొరతనం వారు తెలుసుకోగలగడం సంతృప్తికరమే. క్రిప్సుగారు సర్వవిధములా ఆత్మగౌరవం, నేనిప్పుడు చెప్పవలసిన దేమీలేదు."

అసఫాలీగారు

అసఫాలీగారీలాగు చెప్పారు:—

త్వరలోనే వార్ధాలో, భారత కాంగ్రెసు కార్యవర్గసంఘసభ జరుగుతుంది నేను యీనెల 15వ తేదీని ఢిల్లీనుంచి బయలుదేరి వార్ధా వెళతాను. ప్రస్తుతము నే నేమీ చెప్పదలచుకోలేదు.

ఎం. ఆర్. జయకరుగారు

జయకరుగారీలాగు చెప్పారు:—

"సర్వపార్టీ కార్యవర్గసంఘసభ త్వరలోనే జరుగుతుంది. నిరుటివరకూ నేను లండనులోనే ఉంటూవుండడంవల్ల క్రిప్సుగారినిగురించి నాకు బాగా తెలుసును. క్రిప్సుగారు తన బాధ్యతను సమర్థతతో నిర్వహించగలరు".

సర్ తేజబహాదరు సప్రూగారు

సప్రూగారీలాగు చెప్పారు:—

"క్రిప్సుగారు చాలా సమర్థులు. రష్యాలో వీరిప్రయత్నం సఫలమయినట్లే ఇండియాలో కూడా సఫలమవుతుందని నేనునమ్ముతున్నాను. క్రిప్సుగారికి ప్రజాప్రభుత్వవిధానమునందు గట్టినమ్మకము వున్నది. క్రిప్సుగారు స్వతంత్రమైన భావాలు కలవారు."

జిన్నాగారు

జిన్నాగారీలాగు చెప్పారు:—

"త్వరలోనే ముస్లీలీగు కార్యసంఘసభ జరుగుతుంది ఈలోగానే నేనేమీ చెప్పదలచుకోలేదు."

వి. డి. సావర్కరుగారు

సావర్కరుగారీలాగు చెప్పారు:—

"ఇండో బ్రిటిషు కామనువెల్తులోని బ్రిటను మొదలైన దేశాలకు ఇండియా యేసమయంలోను తీసిపోగూడదు. సమాన భాగస్వామిగా వుండవలెను. ఇండియాలో సంపూర్ణ స్వపరిపాలన నేర్పడవలెను. ఆయా మతాల వారిజన సంఖ్యనుబట్టి ప్రతినిధుల సంఖ్యను నిర్ణయించుటలేదు. (ఆ. ప్రె.)

సర్ విజయాగారు

మద్రాసు, మార్చి 12:—

ఆంధ్రమహాసభ ప్రెసిడెంటయిన మహారాజకుమార్ సర్ విజయాగారు యిట్లు ప్రకటించిరి.

ఎట్టకేలకు తుట్టతుదకు చర్చిలుగారి స్థిరసిద్ధాంతములు అంతరించుచున్నవి. సర్ స్టాఫర్డుక్రిప్సుగారికి భారతదేశము తన పూర్వప్రతిష్టకు తగిన స్వాగత సన్మానము కొనసాగవలెను. సర్ స్టాఫర్డు క్రిప్సుగారు తమ ఆదర్శ ఆశయములకు తగినట్లుగా భారతదేశ సమస్యను పరిష్కరించుటకు వారికి స్వతంత్రాధికారము నిచ్చి బ్రిటిష్ ప్రభుత్వము పంపినయెడల, ప్రతిభారతీయుడును తన కర్తవ్యమును తానుతప్పక నిర్వర్తించగలడని ఆంగ

కామన్సులో ఇండియాగూర్చి చర్చిలు ప్రకటన

ఆంధ్రపత్రిక

ఇండియాకు సర్ స్టాఫర్డు క్రిప్సు రాక

రాష్ట్ర ఆదాయవ్యయములను విడతీయుట

ఆంధ్రమహాసభాధ్యక్షుని కోరికకు గవర్నరు ప్రత్యుత్తరము

మద్రాసు గవర్నరుతో సర్ విజయగారి సంభాషణల వివరములు

మదరాసు, మార్చి 11:—

మహారాజకుమారు సర్ విజయ, ఎం. ఎల్. ఎ. గారు, ఆంధ్రమహాసభాధ్యక్షులయిట్లు ప్రకటించుచున్నారు:—

ఆంధ్రమహాసభా కార్యవర్గంవారు గావించిన యీదిగువతీర్మానమును నిన్న గవర్నరు గారికి యిచ్చితిని.

"ఆంధ్రమహాసభ విశాఖపట్నంలో ఏకగ్రీవంగా గావించిన 2 వ తీర్మానంప్రకారం కేంద్రమునందు రాష్ట్రములలోను ప్రజాప్రతినిధిప్రభుత్వములను స్థాపించినచో శాసనసభ్యులను, ప్రభుత్వంవారును ఆంధ్రరాష్ట్రము ప్రత్యేకించుటకు అవసరమగు చర్యలన్నిటెంటనే అమలు జరుపవలెనని, యీసంఘమువారు కోరుచున్నారు."

గవర్నరుగారి ప్రత్యుత్తరము

గవర్నరుగారు యీవిషయమున తానిపుడే మీకు చెప్పలేననియు, యింకా మంచిరోజులు వచ్చినపుడు అట్టి యేర్పాటు జరుగగలదనియు చెప్పి, ఆంధ్రుల మనోభావమును బాగుగ వారు గుర్తించిరి.

చర్చిలు ప్రకటనలో ఆంధ్రరాష్ట్ర ప్రశంస యుండదు

చర్చిలుగారు ప్రకటింపనున్న ఇండియా విధానమునందు ఆంధ్రరాష్ట్రవిషయ ముండునా యని నేనడుగ, అది యుండనేరదనిరి.

చెన్నరాష్ట్రపు ఆదాయ వ్యయపట్టిక యందు ఆంధ్రజిల్లాల జమాఖర్చులు ప్రత్యేకించుటగూర్చి ఆలోచించెదనని యిదివరకు నేను చూచినపుడు గవర్నరుగారు తెలిపిన విషయం జ్ఞాపకంచేసితిని. ఇపుడు ఆర్థిక కార్యదర్శి స్కాటు బ్రౌనుగారు యీ పనివీలుగాదనియు, కాగితం కరవగుటచేతను, రూ 50,000 అధిక వ్యయమగును కావునను, ఆంధ్రుల యీ కోర్కె యిపుడు తీర్చుటకు వీలులేదన్న విషయం సూచించితిని. అట్లయిన బడ్జటువిభజనకు ఆక్షేపణ పరిపాలనాశాఖల సౌకర్యమునకు సంబంధించినదే కాని, రాజ్యాంగవిషయమగు ఆక్షేపణ కాదనియు, మూడుకోట్ల ప్రజలు వాంఛించునట్టి చాల ముఖ్యమయిన విషయమనియు, రూ 50,000 వ్యయమే ఆక్షేపణగ నెంచినచో, ఆఖర్చు ప్రత్యేకింపబడిన ఆంధ్రజిల్లాల రాబడినుండి పెట్టుకోవచ్చుననియు నేనంటిని. దానిపై గవర్నరుగారు సానుభూతిచూపి, యింత ఆలస్యమయినప్పటికి ఏ మయిన వెంటనే యేర్పాటు చేయుటకు వీలుండు నేమో చూతుననిరి.

బందరు రేవుమాట అసత్యం

బందరురేవు హైదరాబాదు నవాబుగారికి ఒప్పగుటగూర్చి ఆంధ్రులకు గల అనుమానములగూర్చిన తీర్మానము గూడ గవర్నరుగారికిచ్చితిని. ఈ వార్త తనకు ఆశ్చర్యంగావుండనియు, కేవలం వదంతి యనియు గవర్నరుగా రనిరి.

డిఫెన్సుసంఘం

డిఫెన్సు సంఘంలో ఆంధ్రులను నియమించుటనుగూర్చి వతీర్మానం గవర్నరుగారికి తెలిపితిని. డిఫెన్సు సంఘంలో యింకా ఎక్కువమందినిచేర్చుకొన్నచో తప్పక ఒక ఆంధ్రుని నియమింతునని గవర్నరుగా రనిరి.

ప్రభుత్వవర్గమున రాయలసీమకు ప్రాతినిధ్యము

ప్రజాప్రతినిధిప్రభుత్వములలో యిదివరకు రాయలసీమవారికి ప్రాతినిధ్యం లేకుండెను గావున, యికముందు తిరిగి ప్రజాప్రభుత్వం నియమింపబడినచో దత్తమండలాలకు తగినప్రాతినిధ్య ముండాలని తెలిపితిని. క్రొత్త ప్రజాప్రభుత్వం మం దేర్పడునపుడు యీ విజయం వారికి తెలియజేతునని గవర్నరుగా రనిరి.

మల్లయా బర్మా ఆంధ్రులు

ఆంధ్రులు పెక్కండ్రు మలయా బర్మాల నుండి వచ్చుచున్నారనియు, వారికి తగు సౌకర్యములు చేయుటలేదనియు చెప్పితిని. ఈ కష్టసమయమునందు ప్రభుత్వంవారు ఎంత చేయగలరో అంతా చేయుచున్నారనియు, ఏవేని లోపములున్నచో ప్రత్యేకంగా విన్నవించిన యోచింతుమనియు గవర్నరుగారు తెలిపిరి.

ఆంధ్రదేశంలో అరెస్టు అయినవారిలో నేనే ప్రథముడిని

నేను ఉద్యమానికి విముఖుడనని చెప్పడం సమంజసమా?

శ్రీ గోపాలరెడ్డిగారి ప్రకటన

నెల్లూరు, మార్చి 11:—

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మా కిట్లు వ్రాయుచున్నారు:—

ఆంధ్రదేశములో అనుమతిపొందిన సత్యాగ్రహులలో అరెస్టుగాబడుటకు నేనే ప్రథముడను. 12 మాసములు కఠినశిక్ష 1000 రూపాయలు జుల్మానా విధింపబడితిని. నా భార్య శ్రీమతి లక్ష్మీకాంతమ్మయు మార్చి మాసములో సత్యాగ్రహముచేయగా 3 మాసములు శిక్షయు, 500 రూపాయలు జుల్మానా విధింపబడెను. ఇంకను పలువురు నా ఆప్తబంధువులు సత్యాగ్రహము నొనర్చి కారాగారమున కేగిరి.

కడచిన అక్టోబరు మాసము 5 వ తేదీన తిరుచినాపల్లిలోని మిత్రులు శ్రీమాన్ రాజగోపాలాచారిగారికిని, నాకును పిడీకింద నొసగిన సమావేశమునందు మాట్లాడుతూ నేను శీఘ్రకాలములో తిరిగి సత్యాగ్రహము చేసెదనని బహిరంగముగ ప్రకటించితిని. అదియునుగాక అక్టోబరు 10 వ తేదీన నెల్లూరి బహిరంగసభలో శ్రీ ప్రకాశముగారి సమక్షమున గాంధిగారినాయకత్వమున ఏవిధముగా సత్యాగ్రహము జయప్రదముగా జరుగుచున్నది వర్ణించి ప్రశంసించితిని. నవంబరు 8 వ తేదీన గుడ్లవల్లేరునందు జరిగిన తూర్పు కృష్ణా రాజకీయ మహాసభ ప్రారంభోత్సవ సందర్భమునందున అదేవిధముగ సత్యాగ్రహమును కొనియాడితిని అప్పుడును శ్రీ ప్రకాశముగారు హాజరైయుండిరి.

మా జిల్లా కాంగ్రెసు ఏజెంటుగా పని చేసిన శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డిగారితో స్వాతంత్ర్యదినమైన జనవరి 26 వ తేదీన తిరుగ సత్యాగ్రహము చేసెదనని చెప్పియుంటిని. నేను యిప్పటికి నాల్గుసార్లు జైలునకేగితదియు మొత్తము 39 మాసములు శిక్ష విధింపబడినదియు ఆంధ్రమహాజనులకు జ్ఞప్తి యుండవచ్చును.

ఇట్టి సందర్భమున మహాత్మగాంధిగారిచే నడిపింపబడు సత్యాగ్రహమును చేసేదో అల్లక్రిందుచేసితినని శ్రీ ప్రకాశముగారు తలచుట యెట్టి సమంజసమో పాఠకమహాశయులే యూహించుకొనవచ్చును.

ప్రకాశంగారికి గోపాలరెడ్డిగారి ప్రత్యుత్తరము

నెల్లూరు, మార్చి 10:—

శ్రీయుత బి. గోపాలరెడ్డిగారు యం. యల్. ఏ. యీ క్రిందివిధంగా వ్రాయుచున్నారు:—

1942 జనవరి 8 వ తేదీని కాంగ్రెసు శాసనసభ్యులకు సమావేశము జరిగినపుడు అక్కడ బార్డోలీ తీర్మానానుసారం కాంగ్రెసువిధానం ఉండవలెనని అధికసంఖ్యాకులు అనుకూలంగా ఉన్నట్లు కనబడగానే ప్రకాశంగారు ఆ సాయంత్రమే సత్యాగ్రహానికి భంగం కలుగుచున్నట్లు అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఉపపాదిస్తామని తెలియజేసిరి. అ. భా. కాం. సంఘాధ్యక్షులు జనవరి 15, 16 తేదీ అ. భా. కాం. సం. సమావేశంలో ఆతీర్మానమును ప్రత్యేకంగానైనా, అసలు తీర్మానమునకు సవరణగానైనా ఉపపాదించుట కంగీకరింపలేరి. కాని ప్రకాశంగారు మాట్లాడటానికి అవకాశం కలుగగా అసలు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ పరోక్షంగా సత్యాగ్రహ భగ్నోద్యమంతాన్ని ప్రవేశపెట్టిరి. వారు నామీద ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘమువారి యెదుట ఒక ఫిర్యాదు దాఖలుచేస్తారని తెలుస్తుంది. రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘంవారు యేమైనా విచారణ చేసేటట్లైతే నేను అందుకు సిద్ధంగానే ఉన్నాను. అధ్యక్షులు ప్రకాశం యేదో పెద్ద సంచలనం కావాలని కోరుతున్నట్లున్నది. నేను యీ సారి రాష్ట్ర కాంగ్రెసు సంఘసభలలో ఆయన యందు విశ్వాసం లేదనే తీర్మానాన్ని, కార్యసంఘసభలో మరి రెండు తీర్మానాలను ఉపపాదించి ఆ సంచలనాని కవకాశం కలుగజేసెదరు.

అధికారమును ప్రజల హస్తగతము చేయుడు

భారతశాసనసభలో మౌలానా జఫరాలీ హెచ్చరిక

ఫైనాన్సు బిల్లుపై విమర్శలు

ప్రజల ధనప్రాణములను రక్షింపవలసిన ఆవశ్యకత

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 11:—

ఫైనాన్సుబిల్లుపై చర్చ ప్రారంభము కాకపూర్వము, ప్రశ్నోత్తరముల సమయమున, సభలో ఉద్రేకము ప్రబలియుండెను. సర్ గిడ్నీగారు క్లోగారిని కొన్ని ప్రశ్నలు వేయుటగా క్లోగా రొసగిన ప్రత్యుత్తరములు గిడ్నీగారికి కోపకారణమయ్యెను. గిడ్నీగారు అధ్యక్షు నుద్దేశించి, 'ప్రభుత్వంవారు నన్నవమానించుచో నేను భరింపజాలను. నా ప్రశ్నను ఆయన నిరాదరణతో 'జాచెను' అని చెప్పెను. 'నేను గౌరవనీయ సభ్యుని అవమానింపలేదు. ప్రభుత్వమువారు దోక్యము పుచ్చుకొనరని మాత్రము చెప్పితిని' అని క్లోగారు ప్రత్యుత్తర మొసంగిరి.

తరువాత, మరియొక విషయమునుగూర్చి చర్చ జరుగుచుండగా, 'ప్రభుత్వమువారిని నే నెట్టిప్రశ్నలు వేయదలపలేదు. నాకు విసుగుపుట్టినది' అని సర్ గిడ్నీగా రనిరి.

పూనాలో పైనికుల దురాగతముల విషయమై బొంబాయి క్రానికలపత్రిక తెలిపిన సంగతులను పురస్కరించుకొని దేశముఖ్ గారు అడ్జోరన్ మెంటు ప్రతిపాదనము గావింపగోరిరి. కాని ప్రభుత్వమువారు అడ్డు చెప్పుటచేత నది చర్చకురాలేదు. ప్రభుత్వ పక్షమున దేవూరుగారు మొదట గావించిన ఆక్షేపణను అధ్యక్షుడు త్రోసివేసి, ప్రతిపాదనము క్రమమైనదనియే నిర్ణయించెను. కాని దేవూరుమరల ఆక్షేపించుటచే ప్రతిపాదనమునకు 25 మంది అనుకూలముగా నున్నారేమో అధ్యక్షుడు కనుగొనవలసివచ్చెను. సభలో అధికారసభ్యులు 25 మందిగూడ లేకపోవుటచేత ప్రతిపాదన చర్చకు రాపిలులేకపోయెను. గోదుముల కరవుపిషయమై నామెనుగారు ప్రతిపాదింపదలచిన విరామతీర్మానమునకు వాణిజ్యసభ్యుడు ఆక్షేపణ తెలుపలేదు. (ఆ. ప్రె.)

5 స్థాయిసంఘములకు సభ్యుల నెన్నుకొనవలెనను ప్రతిపాదనమును నేడు భారత శాసనసభ వారంగీకరించిరి. ఆ సంఘములే వన (1) వాణిజ్య శాఖ సలహాసంఘము, రాకపోకల శాఖ సలహా సంఘము, రోడ్లసంఘము, రైల్వేల ఆర్థిక స్థాయిసంఘము, రైల్వేల అడ్వైజరీకౌన్సిలు.

ఫైనాన్సు బిల్లుపై చర్చ

ఫైనాన్సు బిల్లును సభవారు విచారింపవలెనని ఆర్థికశాఖాసభ్యుడు ప్రతిపాదన గావించుచు, శత్రువు దేశద్వారములవద్ద నున్నాడని సభ్యులు గ్రహించి, పని త్వరగా ముగియుటకు తోడ్పడవలెనని చెప్పెను.

దేశములో అల్లరులను జరుగనివ్వరాదు

లాల్‌చందు నెవ్రాయిగా రిట్లు చెప్పిరి ఆర్థిక బిల్లులోనివివరములను తెలిసికొనుటకంటె, ప్రభుత్వమువారు ప్రజల ధన ప్రాణ రక్షణకై యెట్టి యేర్పాటులు చేసిరో ప్రజలు యెరుకపరచగా తెలిసికొన గోరుచున్నారు. బ్రిటిషువారు రంగూనును వదలిపెట్టి రాకముందు దోపిడులు, గృహదహనములు జరిగెను. అట్టివి మన దేశములో జరుగనివ్వరాదు. కేంద్ర ప్రభుత్వమువారు స్తబ్ధుగా కూర్చొని బాధ్యత రాష్ట్రీయ ప్రభుత్వములపై బెట్టరాదు. దేశములో ఆహారపదార్థములు తక్కువగానున్నవి. ఇందుకు ప్రభుత్వమువారు బాధ్యులు. ఆహారపదార్థములు తక్కువచో ప్రజలఆందోళన హెచ్చును. విమానదాడి భయము గల ప్రదేశములనుండి వెళ్లిపోవువారికి సౌకర్యములు చేయవలెను. జపాను ఆక్రమించిన దేశములనుండి వచ్చిన భారతీయులకు ప్రభుత్వము తోడ్పడవలెను.

ప్రజలకు ప్రభుత్వమునకు అనుకూలభావము కలిగింపవలెను

సర్ విఠల్‌చంద్రవార్కారుగా రిట్లు చెప్పిరి:—

శత్రువుపు దురభిప్రాయము కలిగించు మాటలను ప్రస్తుతసమయమున ఆంగ్లేయులు గాని భారతీయులుగాని చెప్పరాదు. సర్ రెజినాల్డుమాక్సువెల్లు చెప్పినమాటలు చాల కష్టము కలుగజేసినవి. అందరము కష్టములో నున్నాముగనుక ఆంగ్లేయులు ప్రాతపద్ధతులను మానవలెను. తామే యెక్కువని, నల్లవారిని రక్షించుబాధ్యత తెల్లవారికి కలదని వారు చెప్పకుందురుగాక! బ్రిటిషువారు భారతీయులను దేశరక్షణకై సిద్ధముచేయకపోయిరి. మనలను వారు అసహ్యముతో చూచుచుండిరి. మనము పరుగెత్తిపోవుచో బాధ్యత ఆంగ్లేయులదే ఐనను యుద్ధములో తోడ్పడుటకు మనము సిద్ధముగానున్నాము. ప్రభుత్వమునకు ప్రజలు అనుకూలముగా నుండునట్లు ఇప్పుడు చేయవలసియున్నది. ఇందుకు ప్రభుత్వమువారు తోడ్పడవలెను.

ప్రస్తుత సమయమున ప్రజలపను ప్రభుత్వమునకును ఎడపెడముఖములుగాను వున్నది. ఈ యిరువురికి అనుకూలభావము కలిగింపప్రయత్నింపవలెను.

ఆర్థిక విషయములలో మనపై లండనుకు అధికారములేకుండ ఆర్థికసభ్యుడు చేసెను. కనుక కొంతవరకు మనకు ఆర్థిక స్వాతంత్ర్యము చేకూరినది. బంగారు నిల్వలను ఆర్థిక సభ్యుడెట్లు వినియోగింపదలచుచున్నాడు? అరువుకవులు క్రింద లభించిన వస్తువులను ఇంగ్లండు రొక్కమిచ్చుటలేదు. భారతదేశము రొక్కము చెల్లించుచున్నది. రెండుదేశములను ఒకే విధముగాచూడవలెను. 1000 రూపాయల ఆదాయములపై పన్ను విధించుటవలన ప్రజలలో అసంతృప్తికలుగును. ఫాక్టరీలలో యుద్ధప్రమాద భీకరత్వరగా అమలు చేయవలెను. ఈ యుద్ధము లేకయుద్ధమేనని భారతీయులు తలచునట్లు చేయవలెను తమ దేశస్థులే పరిపాలనకు బాధ్యులుగా నుండుచో ప్రజలకు యెక్కువ యిష్టము. ఇటీవల పండితజవహరూ, పండిట్ పంటు, సి. రాజగోపాలాచారిగారలు గావించుచున్న ఉపన్యాసములు ప్రజలకు ధైర్యము గొలుపుచున్నవి. బ్రిటెను యిదివరకు చేసినపనులను మరువవలెనని వారు చెప్పుచుండిరి. భారతదేశ సమస్యత్వరగాను, సంతృప్తికరముగాను పరిష్కారముచో భారతదేశమునకు, బ్రిటెనుకు, ప్రజాప్రతినిధి రాజ్యములకు అభివృద్ధి చేకూరును.

అధికారము ప్రజల హస్తగతము చేయుడు

మౌలానా జఫరాలీగా రిట్లు చెప్పిరి:—

భారతదేశ మహమ్మదీయుల ప్రతినిధులు బెంగాలు, సింధు ప్రధానులని బ్రిటిషువారిని నమ్మించుటకు కొందరు ప్రయత్నించుచున్నారు. వీరు మహమ్మదీయుల ప్రతినిధులెంతమాత్రముకారు. ఎన్నికలు జరుపుచో వీరు ఓడిపోయి, లీగువారు విస్తారముగా నెన్నుకొనబడెదరు. ప్రస్తుత రాజకీయ దుస్థితి తొలగించుట చాల సూటిగ్రహము. నిజమైన అధికారమును ప్రజల హస్తగతము చేయుటకు ప్రభుత్వమువారు నిశ్చయించుకొనుచో రాజకీయసమస్య పరిష్కారమగును. హిందువులను మహమ్మదీయులను ఏకముచేయుశక్తులు దేశములో బాగుగా పనిచేయుచున్నవి. మీరు (ప్రభుత్వసభ్యుల నుద్దేశించి) అధికారమును ప్రజల హస్తగతము చేయ నిశ్చయించుకొనుచో హిందూమహమ్మదీయ విభేదములు అదృశ్యములగును. బ్రిటిష్ ప్రభుత్వ దేశీయ, విదేశాంగ విధానములలోనే అనేక తప్పులు జరిగినవి. సిరియా, ఇరాక్, ఇరాన్ దేశములలో బ్రిటను అవలంబించిన విధానము సరియైనదికాదు. ఈ దేశములను టర్కీ కిచ్చియుండవలసినది. మేము బ్రిటిష్ ఇండియావారమైనను మొదట మహమ్మదీయులము. పర్షియా, ఇరాకుయెడల మాకు సానుభూతి కలదు. సర్దార్ శార్దూలసింగు అరెస్టుగూడ పొరబాటే. ఫార్వర్డ్ బ్లాకును అక్రమసంస్థగా ప్రకటింపుడు లేదా సర్దారును విడుదలచేయుడు. భారతదేశములో జపానుయెడల సానుభూతి కలవారున్నారను అభిప్రాయము ప్రజలకు కలిగించుచో చాల అనర్థము వాటిల్లును. అలమామ్రికీ అరెస్టుగూడ తప్పే. ఇప్పుడు మీరు భారతదేశమును ఒక ముఖ్య దేశముగ గుర్తింపవలెను ఏ. బి. సి. రాజ్యములలో డచ్చివారు పోయిరి. బర్మారోడ్డును జపానువా రడ్డగించుటచేత చీనావారక్షములో నుండును. అమెరికా బలమంతో తెలియదు. కనుక యిప్పుడు యుద్ధములో విజయము కలింపగలదేశము భారతదేశము. మీరు నిజముగా భారతదేశమును ముఖ్యమైనదేశముగా పరిగణించుచున్నారా?

ప్రజాప్రతినిధులను నిరాదరణతో జూచుట

హుస్సేన్ భాయ్‌లాల్జీగారిట్లు చెప్పిరి:—

ప్రభుత్వమువారు ప్రజాప్రతినిధులను నిరాదరణతో జూచుచున్నారు. దేశరక్షణ విషయమై ప్రభుత్వమువారు సంగతులేమియు తెలుపుటలేదు. జిల్లాలలో పౌరరక్షణ కార్యములను గూర్చి గూడ వారు తెలుపుటలేదు. దేశములో గల యంత్రపనిముట్లను ప్రభుత్వమువారు సేకరింపవలసియున్నది. బ్రిటెను, ఆస్ట్రేలియాలలో నిట్లు చేసియుండిరి.

ఆర్థికసభ్యుడు: ఈ పనిముట్లకు ప్రభుత్వమువారు గాలించుచున్న విషయము ప్రతివారికి తెలిసియున్నది. ఈ పనిముట్లు యెచ్చట నున్నవో తెలియుచో హుస్సేన్ భాయ్‌గారు తెలుపవలెను.

హుస్సేన్ భాయ్:—ప్రభుత్వమునకు యంత్రపనిముట్లు తక్కువని నిన్న జంకిన్సు ఉపన్యాసమువలన నాకు తెలిసెను. ఇవి యెక్కడ దొరకునో యింత శీఘ్రముగానే సెట్లు చెప్పగలను. భారతదేశములో 350 బట్టల మిల్లులు, 100 జనపనార మిల్లులు నుండెను. వీనిలో కర్మాగారములుగూడ నుండెను. ఇవిగాక 250 పెద్ద కర్మాగారములు (వర్క్ షాపులు) గూడ నుండెను. ఆస్ట్రేలియాలోవలె వీని నుపయోగించుకొనవచ్చును. పగటిపూట వీనిలో సాధారణ పని చూచుకొనుచు, రాత్రిపూట మందు గుండు సామగ్రి తయారుచేయుటకు వీని నుపయోగించుకొనవచ్చును.

ఏడెనులోనికి భారతీయులను రాకుండ నిషేధించిరి. ఇది చాలా ఆక్షేపణీయము. ఏడెనుకై భారతీయులు 70 కోట్లు ఖర్చుపెట్టిరి. ఏడెనును రక్షించుటకు భారతసైనికులు పనికివత్తురుగాని, న్యాయవాదులు, వర్తకులు మున్నగువారు పనికిరారున్నారు

ఆర్థికసభ్యుడు: బ్రిటెనులోనె చాలచోట్లకు సామాన్యప్రజలను పోనిచ్చుటలేదు. దేశరక్షణకై సైనికులనుమాత్రమే పోనిచ్చుచున్నారు.

లాల్జీ: బ్రిటిషువారు ఏడెనులోనికి స్వేచ్ఛగా వెళ్లవచ్చును. ఆంగ్లేయులను, ఇతర విదేశస్థులను వెళ్లనిచ్చి భారతీయులను వెళ్లనిచ్చుటలేదు.

హుస్సేన్ భాయ్ లాల్జీగారి ఉపన్యాసము పూర్తికాకముందే గోధుమల కరువు విషయమై నామెనుగారు ప్రతిపాదించిన విరామతీర్మానముపై చర్చ ప్రారంభమయ్యెను.

అగ్నివల్ల గాని, ప్రమాదమువల్ల గాని యిబ్బంది కలుగకుండా మీ ఆస్తిని కాపాడుకొనుడు.
"ఈ రోజు నాకు ఆ విధముగా జరుగదు" అను ఉపేక్ష రేపటికి పశ్చాత్తాపముగా మారవచ్చును."

యునైటెడ్ ఇండియా
ఫైర్ అండు జనరల్ యిన్స్యూరెన్సు
కంపెనీ, లిమిటెడ్.
యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగు,
యెస్ ప్లనేడ్, మదరాసు.
టెలిఫోన్: 4241. పో. బా. 1207. Telegrams: "UNIGEN"
అగ్ని, మోటారుకారు భీమాచేయబడును
యన్. రామారావు,
జనరల్ మేనేజరు.

యన్. జి. రంగాగారు

ఎట్టి షరతులేక విడుదలచేయబడిరి

వెల్లూరు, మార్చి 11:—

ప్రొఫెసరు ఎన్. జి. రంగా ఎం. ఎల్. ఎ గారు నేడు సాయంకాలం ఎట్టిషరతులు లేకుండ విడుదల చేయబడిరి. వీరు 1940 ఏప్రిలునుండి జెయిలులోనున్నారు. 1941 ఫిబ్రవరి 11 నుండి విచారణ లేకుండ నిర్బంధమునం దుంచబడిరి.

వీరి విడుదలకి, డిటెన్యూల కేసు విచారణకు ఎట్టి సంబంధం లేదని తెలియుచున్నది

మదరాసు, మార్చి 12:—

ఎన్. జి. రంగాగారు నేడుదయం మదరాసువచ్చిరి. రేపు ఎట్లుండి యిక్కడనుండుదురు. నేడు సర్. బోసు, ప్రధానకార్యదర్శి రామమూర్తిగారిని చూడనున్నారు.

సర్ విజయాగారు కాశీకి వెళ్లిరి

చెన్నపురి, మార్చి 12:—

ఆంధ్ర మహాసభాధ్యక్షులు శ్రీ సర్ విజయానంద గజపతి మహారాజాగారు రెండు రోజులు మద్రాసులోఉండి నిన్న గవర్నరును చూచి నేటి ఉదయం గ్రాండుట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో కాశికి వెళ్లిరి.

యుమై ప్రభుత్వమువారు సంగతులేమియు తెలుపుటలేదు. జిల్లాలలో పౌరరక్షణ కార్యములను గూర్చి గూడ వారు తెలుపుటలేదు. దేశములో గల యంత్రపనిముట్లను ప్రభుత్వమువారు సేకరింపవలసియున్నది. బ్రిటెను, ఆస్ట్రేలియాలలో నిట్లు చేసియుండిరి.

ఆర్థికసభ్యుడు: ఈ పనిముట్లకు ప్రభుత్వమువారు గాలించుచున్న విషయము ప్రతివారికి తెలిసియున్నది. ఈ పనిముట్లు యెచ్చట నున్నవో తెలియుచో హుస్సేన్ భాయ్‌గారు తెలుపవలెను.

హుస్సేన్ భాయ్:—ప్రభుత్వమునకు యంత్రపనిముట్లు తక్కువని నిన్న జంకిన్సు ఉపన్యాసమువలన నాకు తెలిసెను. ఇవి యెక్కడ దొరకునో యింత శీఘ్రముగానే సెట్లు చెప్పగలను. భారతదేశములో 350 బట్టల మిల్లులు, 100 జనపనార మిల్లులు నుండెను. వీనిలో కర్మాగారములుగూడ నుండెను. ఇవిగాక 250 పెద్ద కర్మాగారములు (వర్క్ షాపులు) గూడ నుండెను. ఆస్ట్రేలియాలోవలె వీని నుపయోగించుకొనవచ్చును. పగటిపూట వీనిలో సాధారణ పని చూచుకొనుచు, రాత్రిపూట మందు గుండు సామగ్రి తయారుచేయుటకు వీని నుపయోగించుకొనవచ్చును.

ఏడెనులోనికి భారతీయులను రాకుండ నిషేధించిరి. ఇది చాలా ఆక్షేపణీయము. ఏడెనుకై భారతీయులు 70 కోట్లు ఖర్చుపెట్టిరి. ఏడెనును రక్షించుటకు భారతసైనికులు పనికివత్తురుగాని, న్యాయవాదులు, వర్తకులు మున్నగువారు పనికిరారున్నారు

ఆర్థికసభ్యుడు: బ్రిటెనులోనె చాలచోట్లకు సామాన్యప్రజలను పోనిచ్చుటలేదు. దేశరక్షణకై సైనికులనుమాత్రమే పోనిచ్చుచున్నారు.

లాల్జీ: బ్రిటిషువారు ఏడెనులోనికి స్వేచ్ఛగా వెళ్లవచ్చును. ఆంగ్లేయులను, ఇతర విదేశస్థులను వెళ్లనిచ్చి భారతీయులను వెళ్లనిచ్చుటలేదు.

హుస్సేన్ భాయ్ లాల్జీగారి ఉపన్యాసము పూర్తికాకముందే గోధుమల కరువు విషయమై నామెనుగారు ప్రతిపాదించిన విరామతీర్మానముపై చర్చ ప్రారంభమయ్యెను.

సుప్రసిద్ధ
ఉన్మాద వైద్యాలయము
స్థాపితము: 1753 సం॥రం
పెనికేరు, అలమూరుపోస్టు, తూ॥గో॥జి॥
మేము ఎటువంటి పిచ్చివ్యాధులనైనను అతిసైపుణ్యముగా స్వల్పకాలములో బాగుచేయుచున్నాము. కేట్లాగ ఉచితము నెలరోజులకు మందు చార్జీలు 8-0-0 లు పోష్టుఖర్చులు వేరు.
అంగర పాపాచార్యులు బ్రదర్సు
రంగాచార్యులు, రామానుజాచార్యులు.
బ్రాంచీలు:
కోట రామచంద్రపురం, కందులపాలెం, ఏలూరు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరు

డా॥ సర్ సి. రామలింగారెడ్డి గారికి పోటీలేదు

వాల్తేరు, మార్చి 11:—

ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరు పదవికి సర్ సి. రామలింగారెడ్డి కే. టి. యం. ఏ. (కాంటబ్) ఆనర్. డి. లిట్. (ఆగ్ర) యం. యల్. సి. గారొక్కరే నామినేటుచేయబడిరి. అందుచేత 14 వ తేదీ సెనెటుమీటింగువారిని ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరుగా నెన్నుకొన్నట్లు ప్రకటించెదరని రిజిస్ట్రారుగారు తెలియజేయుచున్నారు.

నెల్లూరు స్థితిగతులు

పాదరక్షతో దెబ్బ

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, మార్చి 10:—

నిన్నరాత్రి పెట్టేటి వెంకయ్య శెట్టిగారిని ఒక మహమ్మదీయుడు జండాపీఠి సమీపమున, పోలీసుస్టేషనుదగ్గర పాదరక్షతో కొట్టినట్లు రిపోర్టువచ్చినది.

హత్యారోపణ తోసివేయబడుట

నెల్లూరు రైలువేస్టేషను సమీపమున వెంకటస్వామి అనువానిని అబ్దుల్ రహిమాన్ చంపినాడని తేబడిన కేసును సెషన్సుజడ్జిగారు తోసివేసిరి.

వెండి బంగారు ధరలు

చెన్నపురి, మార్చి 12:—12-30 Noll

పవరను 1-కి (టోకుధర)	41-4-0
పవరను 1-కి (చిల్లరధర)	41-6-0
మింటుబార్ గోల్డు తులా 1-కి (రాడి)	57-8-0
,, ,, (వా)	56-0-0
గోల్డుబిస్కెట్టులను 1-కి	56-14-0
సీమ వెండి తులము 100-కి (రాడి)	97-0-0
వెండి , (వాయి)	91-0-0
వెండి తులం 1-కి	0-15 6

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.

తెలుగు సంవత్సరాది

ఆంధ్రరాష్ట్రోత్సవాలు జరుపాలి

సర్ విజయగారి విన్నపం

మదరాసు, మార్చి 12:—

ఆంధ్రమహాసభాధ్యక్షులగు సర్ విజయగారు స్వరాష్ట్రమునందు పరరాష్ట్రములందున్న ఆంధ్రులందరికి యీదిగువ విన్నపం ప్రకటించుచున్నారు:—

తెలుగు ఉగాదిపండుగ యీ నెల 17 వ తేదిన పడింది. అది ఆంధ్రులకు ఉత్సవదినం. ప్రత్యేకంగా ఆంధ్రరాష్ట్ర సిద్ధికోరు ప్రత్యేకోత్సవ దినంగా కొన్ని సంవత్సరాల నుండి చాలచోట్ల జరుపబడుచున్నది. విశాఖపట్నం సభా తీర్మానం ప్రకారం ఆంధ్ర మహాసభ నూతన నిర్మాణవిధానం ఆనాటినుండి అమలులోనికి వచ్చును. కావున ఆనాడు ఆంధ్రులు ఏ మూల నున్నాసరే, తగుకీర్తిని ఉత్సవములు జరిపి, నేటి ప్రపంచ క్లిష్టపరిస్థితులయందు తమ బాధ్యత నిర్వహించుటకే గాక యుద్ధానంతరం తప్పక రానున్న క్రొత్త నిర్మాణ విధానమునందు తమకు న్యాయమును అర్హమగుస్థానముండునట్లు భద్రపరచుటకు కృషిచేయ సంకల్పం ప్రకటించాలి.

అందరును ఆంధ్ర సంఘము [illegible] లోను ఉగాదినాడు [illegible]భ్యుదయముల కోరుచు [illegible]ను.

ఎం. ఎస్. ఎం. రైల్వేలో ఆంధ్రుల కుద్యోగములు

జెనరలు మేనేజరుకు ఆంధ్రమహాసభాధ్యక్షుల మెమోరాండం

చెన్నపురి, మార్చి 12:—

ఆంధ్ర మహాసభాధ్యక్షులు సర్ విజయగారు నిన్న సాయంత్రం మదరాస్ అండ్ సదరన్ మహారటా రైల్వే ఏజెంట్ అండ్ జెనరల్ మేనేజర్ సి. జి. డబ్లియు. కార్డన్ గారిని సందర్శించి మద్రాస్ దక్షిణ మహారటా రైల్వేలోని ఉన్నతోద్యోగములందు ఆంధ్రులకు జరుగుచున్న అన్యాయములను తెలియజేయుచు ఒక మెమోరాండమును అందజేసిరి. కార్డన్‌గారు సర్ విజయగారిని చాల మర్యాదతో ఆహ్వానించి, సర్ విజయగారు తెలిపినవిషయములను శ్రద్ధతో విచారింతుమని చెప్పిరి. సర్ విజయగారి మెమోరాండమునకు త్వరలో తమ సమాధానమును తెల్పెదమని కార్డన్ గారు చెప్పిరి. ఈసమాధానము రాగానే సర్ విజయగారి మెమోరాండము, ఏజెంటు సమాధానమునందలి వివరములు ప్రచురించబడును.

చెన్నపురి ఇంజనీరింగు పనివారల సంఘం

పై సంఘం యాజమాన్యమున రేపు 13వ తేదీ సాయంత్రం 5-30 గం॥ హైకోర్టు సముద్రతీరమున బహిరంగసభ శ్రీ వి. చక్రయ్యశెట్టి మేయరుగారి అధ్యక్షతను జరుపను. శ్రీయుతులు జి. శెల్వపతి చెట్టియార్, ఆర్. ఏ. రాజగోపాల నాయుడు, దైవశిఖామణి నాయకరు యన్. తిరువేంగడం మొదలగువారు ఉపన్యసింతురు.

ప్రకాశంగారి

తీర్మానము

నెల్లూరు, మార్చి 11:—

శ్రీ బెజవాడ గోపాల